
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 16, ఫిబ్రవరి 2025 16 పేజీలు





# ఓలింగా.. ఓలింగా..!

## దారులన్నీ పెద్దగట్టు వైపే..

## నేటి నుంచి పెద్దగట్టు జాతర ప్రారంభం

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేశారు. రంగులరాట్నం, బ్రేక్ డాన్స్, సర్కస్, హంస వాహనము, ఎగ్జిబిషన్ తదితర వినోద శాలలను ఏర్పాటు చేశారు. మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా నిమిత్తం 14 ప్రదేశాల్లో నల్లాలు ఏర్పాటు చేశారు. 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు సిద్ధం చేశారు. 68 సీసీ కెమెరాలు అమర్చి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలీస్ శాఖ అలర్ట్ అయింది. చెరువు కట్టపై నడిచే భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా హైమాస్ లైట్లు బిగించారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు చలువ పందిళ్ళు నిర్మించారు. జాతర నిర్వహణకు ప్రభుత్వము 70 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని చదును చేయించింది. గుట్టపైన దేవాదాయ శాఖ

వివరాలు 2 లో..



**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** సూర్యాపేట జిల్లాలోని చివ్వేంల మండలం దురాజ్పల్లి గ్రామంలో శ్రీ లింగమంతుల స్వామి జాతర నేడు ప్రారంభం కానుంది. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ జాతరకు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ అధికారులు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వము ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో జాతర నిర్వహణకు కావలసిన సౌకర్యాలను కల్పించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఆలయాన్ని రంగులతో ఆకర్షనీయంగా అలంకరించారు. ఆలయం చుట్టూ చలవ పందిళ్లు వేశారు. పరిసరాల్లో దుకాణాలు వెలిశాయి. ఈనెల 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు జాతర నిర్వహణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జాతర కావడంతో అధికార యంత్రాంగము ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కున్నారు.

- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- విద్యుత్ దీపాల కాంతుల నడుమ ఆలయం
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు
- 2000 మందితో పోలీసు బందోబస్తు
- జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు
- ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ
- నేటి నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర

2వ పేజీలో..

## ప్రజలు భయాందోళనలకు గురికావద్దు



2 లో..

- అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి 45 కోళ్ల కళేబరాలను బయటికి తీసివేత
- మండలంలోని కోళ్ల పరిశ్రమలను పరిశీలన
- యాజమానులకు హెచ్చరికలు
- అధికారులు నీటి శుద్ధి విషయంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**పెద్ద అడిశర్లపల్లి, 15 పిబ్రవరి ప్రభాతవార్త:** అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో మృతి చెందిన కోళ్లను వేసిన సంఘటన పట్ల ప్రజలు ఎవరు అపోహలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రిజర్వాయర్ లో మృతి చెందిన కోళ్ల వేసిన సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, వెటర్నరీ, జలమండలి తరఫున మల్టీ డిసిప్లీనరీ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరితోపాటు, మూడవ పార్టీకి చెందిన లూసిడ్ కంపెనీకి నీటి శాంపిళ్లను పంపించడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు

## నేటి నుంచి ఈ నెల 28 వరకు మరోసారి కులగణన సర్వే

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసుకో లేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్

# ఒలింగా.. ఓ లింగా!

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు, గుట్ట కింద మున్సిపల్ శాఖ అధికారులు అభివృద్ధి పనులు చేపట్టారు. మున్సిపల్ శాఖ అధికారులు 1.67 లక్షలతో అభివృద్ధి పనులు చేశారు. బుట్ట చుట్టూ హైమాస్ టవర్ లైట్లకు 35 లక్షలు కేటాయించారు. భారీ గేట్లు నిర్మాణానికి 12 లక్షలు, తాత్కాలిక టాయిలెట్లకు 12 లక్షలు నిధులు కేటాయించారు. అంతేకాకుండా చెత్త తొలగింపుకు 25 లక్షలు నేల చదునుకు 10 లక్షలు ఆలయం చుట్టూ చెట్లపొదులు తొలగించేందుకు ఎనిమిది లక్షలు తాగునీటి సరఫరాకు మూడు లక్షలు నీటి ట్యాంకర్ల కోసం ఐదు లక్షలు బురద తరలించేందుకు నాలుగు లక్షలు సీసీ రోడ్ల మరమ్మతులకు ఐదు లక్షలు జాతర స్టోర్ డస్ట్ కు ఐదు లక్షలు గ్రావెల్ నిమిత్తం ఐదు లక్షలు సీసీ కెమెరాలు సోలార్ లైట్ల మరమ్మతుల గాను ఐదు లక్షలు కేటాయించి పనులు చేశారు. భక్తులు స్థానాలు చేసే చోట ప్లాట్ఫారం పైప్ లైన్ ఏర్పాటుకు 9.30 లక్షలు నీటి మోటార్స్ సింథటిక్ ట్యాంక్స్ హెచ్ డి పి ఓ పైప్ లైన్ నిమిత్తం ఐదు లక్షలు కోనేరులో శివుడి విగ్రహం ప్రతిష్టించేందుకు మూడు లక్షలు నిధులు కేటాయించి పనులు చేస్తున్నారు. పారిశుధ్య సమస్య లేకుండా మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించే కార్యక్రమము చేపట్టారు. పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా ముందస్తు చర్యలు చేపట్టారు. భక్తులు జాతరకు తరలివచ్చేందుకుగాను సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. సూర్యాపేట నుంచి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ పెద్దలకు 40 రూపాయలు పిల్లలకు 20 రూపాయలు ధర ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 90 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించారు. ఒక్కొక్క షిఫ్ట్ లో 30 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది పనిచేస్తారు . మరో 37 మంది అధికారులు పర్యవేక్షిస్తారు. సరఫరాలో అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు సిబ్బందితో 9 లొకేషన్లు ఏర్పాటు చేశారు. గుట్టపైన ప్రత్యేక ట్యాంక్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. 24 మంది డాక్టర్లతో 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని మూడు అంబులెన్స్లను అందుబాటులో ఉంచుతున్నారు. అగ్నిమాపక వాహనాలను కూడా అందుబాటులో ఉంచారు. ఫుడ్ కమిటీ కూడా ఎప్పటికప్పుడు పదార్థాలను పరిశీలిస్తారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విలువైన వస్తువులు వెంట తీసుకురావద్దని సెల్ ఫోన్స్ జాగ్రత్తగా ఉంచుకోవాలని ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలను వృద్ధులను ఒంటరిగా వదిలిపెట్టవద్దని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కంట్రోల్ రూమ్ పోలీస్ హెల్ప్ లైన్ సెంటర్లను సంప్రదించి సహాయం పొందవచ్చుని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. 50 మంది సిబ్బందితో షీ టీమ్స్ బృందాలను ఏర్పాటు చేశారు. మఫ్టీ టీం ను కూడా అందుబాటులో ఉంచారు. దొంగతనాల నివారణకు స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశారు. జాతరలో బెట్టింగులు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా చర్యలు చేపట్టారు. పోలీస్ కంట్రోల్ రూమ్ కు సీసీ కెమెరాలు అనుసంధానం చేశారు. ఆదివారం ఉదయం నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు చేసేలా పోలీస్ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కెట్పల్లి వద్ద మళ్లించి నల్లగొండ మిర్యాలగూడ హుజూర్నగర్ కోదాడ మీదుగా విజయవాడకు మళ్లిస్తున్నారు. విజయవాడ నుండి వచ్చే వాహనాలను కోదాడ మిర్యాలగూడ నల్గొండ నార్కట్పల్లి మీదుగా హైదరాబాదు తరలిస్తున్నారు. కోదాడ మునగాల గుంపుల మీదుగా సూర్యాపేట పట్టణానికి వచ్చే ఆర్టీసీ బస్సులు చిన్న ప్రజా రవాణా వాహనాలు ఎస్సారెస్పీ కెనాల్ నుండి బిబి గూడెం నుండి సూర్యాపేటకు పంపుతారు. సూర్యాపేట నుండి కోదాడకు వెళ్లే ఆర్టీసీ బస్సులు ప్రజా రవాణా వాహనాలు కూడా గ్రామం మీదుగా ఐలాపురం వద్ద ఖమ్మం జాతీయ రహదారి మీదుగా రాఘవాపురం స్టేజి నుండి నామవరం గ్రామం మీదుగా జాతీయ రహదారి 65 పై గుంజలూరు స్టేజి వరకు మళ్లించి కోదాడ విజయవాడ వైపుకు పంపడం జరుగుతుంది. సూర్యాపేట జాతరకు వచ్చే భక్తుల వాహనాలను జాతీయ రహదారి 65 మీద హెచ్పి పెట్రోల్ బంక్ నుండి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో వాహనాల పార్కింగ్ కు ద్విచక్ర వాహనాలను కార్లు ఆటోలు ట్రాక్టర్లు ఇతర వాహనాలు పార్కింగ్ చేసుకునేలా స్థలాన్ని ఏర్పాటు చేశారు. గరిడేపల్లి పెన్పడు వైపుగా జాతరకు వచ్చే వాహనాలను కలెక్టర్ పాత కార్యాలయం వెనక స్థలంలో పార్కింగ్ చేసుకునేలా కేటాయించారు. కోదాడ మునగాల గుంపుల నుండి వచ్చే వాహనాలను కాసింపేట గ్రామం వెళ్లే మార్గంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. మోతే చివ్వెంలా మీదుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను మున్యా నాయక్ తండ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాగా భారీ బందోబస్తు జాతర వద్ద ఏర్పాటు చేస్తున్నారు. ఇద్దరు ఏఎస్పీలు పదిమంది డిఎస్పీలు 35 మంది సిఐలు 148 మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్స్ 400 మంది మహిళా సిబ్బంది రెండు వందల మంది జాతరలో బందోబస్తులో ఉండనున్నారు. అంతేకాకుండా షీ టీమ్స్ బృందాలు మఫ్టీ సిబ్బంది సిసిఎస్ సిబ్బంది టెక్నికల్ టీం సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది డాగ్ స్క్వాడ్ రోప్ టీమ్స్ పోలీస్ కళాబృందాలు ఉంటాయి. సూర్యాపేట జిల్లా పోలీసు సిబ్బందితో పాటు నల్లగొండ వికారాబాద్ మహబూబ్నగర్ సంగారెడ్డి నాగర్ కర్నూల్ నారాయణపేట వనపర్తి జోగులాంబ గద్వాల ఖమ్మం మహబూబాబాద్ కొత్తగూడెం జిల్లాల నుండి కూడా పోలీస్ సిబ్బంది జాతర విధులకు తరలివచ్చారు. భారీ బందోబస్తు నడుమ జాతర జరగనుంది. లింగమంతుల స్వామి జాతరకు రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. యాదవుల ఆరాధ్య దైవం.

లింగమంతుల స్వామి శాకాహారి. భక్తులు ఆయనకు నైవేద్యాన్ని సమర్పిస్తారు. మిగిలిన దేవతలకు జంతుబలి ఇస్తారు. మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతర జరుగుతుంది. జాతర సందర్భంగా భక్తులు కోరికలు కోరుకుని తీరగానే తిరిగి జాతర సందర్భంగా మొక్కులు తీర్చుకోవటం సర్వసాధారణం. వివిధ ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యాలను కల్పించారు. ఇతర జిల్లాలనుంచి కూడా జాతరకు వచ్చేలా ఆర్టీసీ అధికారులు బస్సులను అందుబాటులో ఉంచారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నేటి ఉదయం జాతర ప్రారంభం కానుంది.

# ప్రజలు భయాందోళనలకు గురికావద్దు

(మొదటి పేజీ తరువాయి..)

9 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింకు కెనాల్ లో చనిపోయిన కోళ్లను పడేసినట్లు తమ దృష్టికి వచ్చిందని , అయితే కోళ్ల మృత దేహాలు, మృత కణాలు అన్నీ కెనాల్ ఒడ్డుకు కొట్టుకువచ్చినట్లు ఆమె తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్,ఏ ఎస్పీ దేవరకొండ ఆర్డిఓ , జలమండలి, పోలీస్ ,రెవెన్యూ ,ఇరిగేషన్,వెటర్నరీ అధికారులతో కలిసి అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పీఏ పల్లి మండలం అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో చనిపోయిన కోళ్లు వేశారని సమాచారం వచ్చిన వెంటనే ఇరిగేషన్, రెవెన్యూ ,పోలీస్, వెటర్నరీ, జలమండలి తరఫున సమగ్ర విచారణ జరిపించడం జరిగిందని, తమ విచారణలో 9 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ఒక పౌల్ట్రీ ఫార్మ్ యజమాని చనిపోయిన 45 కోళ్లను లింకు కెనాల్లో విసిరి వేశారని, ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఏఎస్పీ అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపి ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు చేశారని, రెవెన్యూ శాఖ తరఫున పబ్లిక్ న్యూసెన్స్ కింద, 133 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమకందిన సమాచారం మేరకు నీరు ఎలాంటి కలుషితం కాలేదని, నీటి ప్రవాహంలో ఎలాంటి మృత కళేబరాలు లేవని, అయినప్పటికీ భూపాల్ లోని ల్యాబ్ కు కూడా నీటి శాంపిల్లను పంపిస్తున్నామని, రానున్న 10,15 రోజులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇందుకోసం జలమండలి తరఫున ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామని, శుక్రవారం నుండి డ్రోన్లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని, కెనాల్ రిజర్వాయర్, గేట్ ఏరియా, పంప్ ఏరియాలలో ఎలాంటి కోళ్ళ మృతదేహాలు కనిపించలేదని ఆమె తెలిపారు.

కాబట్టి ప్రజలు ఎవరు అపోహలకు గురి కావద్దని పునరుద్ఘాటించారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి మూడు స్థాయిల్లో తాగునీటినీ ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే వదలడం జరుగుతుందని, అలాగే ఫిల్టర్ చేసిన నీరు 20 రోజుల నిలువ ఉంటుందని, నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో కోడి మృతదేహాలు వేసిన వట్టిపట్ల చర్య దుస్సాహస చర్య అని ఆమె పేర్కొన్నారు.

ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకుంటుందని, అలాంటి వ్యక్తులని వదిలే ప్రసక్తి లేదని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఎంతో మంది ప్రజలకు తాగునీరు అందించే నిర్మాణాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రానున్న పది రోజుల్లో చుట్టుపక్కలగ్రామాలలో పౌల్ట్రీ ఫామ్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ లలో బతికున్న కోళ్లకు స్వాబ్ టెస్టుల తోపాటు వైరల్ కల్చర్ టెస్ట్ చేయిస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేకించి వెటర్నరీ టీం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు, దేవరకొండ ఏ ఎస్పి మోనిక, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇరిగేషన్ డి ఈ నాగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మహేందర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జలమండలి అధికారులు, తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి ఈ నెల 28 వరకు మరోసారి కులగణన సర్వే

(మొదటి పేజీ తరువాయి..)



హనుమంత రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 28 వరకు సర్వేను నిర్వహిస్తామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040 211111111 కి ఫోన్ చేయవచ్చుని,ప్రజాపాలన సేవా కేంద్రాలలో , అలాగే ఆన్ లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చుని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలకు నేరుగా వెళ్ళి వివరాలు నమోదు చేసుకోవా ల ని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని కోరారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజకీయ జోక్యం లేకుండా పేదలందరికీ సంక్షేమపథకాలు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కే ంద్ర బడ్జెట్‌లో మార్పులు చేసి వ్యవ సాయరంగం, గ్రామీణ ఉపాధి హామీ, కార్మికరంగానికి అత్యధిక నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో దేశంలో ప్రాధాన్యత ఉన్న అంశాలకు నిధులు ఇవ్వలేదని బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బడ్జెట్‌ను మార్చడం జరిగిందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, తంగెళ్ల వెంకటచంద్ర, మద్దెల జ్యోతి, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, నర్సింగ్ లింగమ్మ, చిన్నం వీరమల్లు, దుగ్గి నాగమణి, ఇందిరాల త్రివేణి, పంగ వెంకట్, దుగ్గి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు, ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ లు అన్నారు. శనివారం హాలియాలో ఎస్ఎఫ్ఐ అనుముల మండల మహా సభలకి ముఖ్య అతిథులు గా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గోంగూడ అక్కడే ఉన్నాయని విద్యార్థులకు అందవలసిన స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలకి సొంత భవనం లేక విద్యార్థులు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నారు అయినా కానీ కడుతున్నామని కాలయాపన చేస్తున్నారు కానీ విద్యార్థులకు సొంత భవనం అందించలేదు, బీసీ బాయ్స్ హాస్టల్ కి కూడా సొంత భవనం లేక అద్దె భవనంలో ఉంటున్న పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి వున్నాడు కాని విద్యాశాఖ మంత్రి లేనటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో దాపురించిందని అన్నారు. ఈనెల 19 ,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా



వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శి లుగా నాగరాజు బూడిగాపాక వర్షిత్ , కమిటీ సభ్యులుగా దత్తు, కార్తీక, అజయ్ దుర్గ ప్రసాద్, శివాని, మధు, ప్రియ క, నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వర్షిత్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతరలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక: ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:**

తెలంగాణ జాతరులకు, సంస్కృతిక , సంప్రదాయాలకు ప్రతికని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పందాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషి ఆధ్యాత్మికతతోనే క్రమశిక్షణగా నిబద్ధతతో పనిచేయడానికి దోహదపడతాయన్నారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎం సి కోటిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది అంజద్ ఖాన్, గ్రామస్తులు అనుముల యాదయ్య, మారెపల్లి క్రాంతి, మెండే



ఏడుకొండలు,రుద్రాక్షి భిక్షపతి, గండే యాదయ్య, దేవాలయ ఛైర్మన్ గడిదే శ్రీను, భీమా నాయక్, గండె వెంకటయ్య, నక్క దుర్గశంకర్ ,అయితరాజు నాగరాజు, గణపతి వెంకన్న, రామగిరి మల్లేష్, వింజమూరి సురేష్, గండికోటగిరి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:** హాలియా మున్సిపాలిటీలోని వి ఎస్ ఆర్ పాఠశాలలో శనివారం స్వపరీ పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, మండల అధికారు లుగా, జిల్లా స్థాయి అధికారులుగా, రాష్ట్ర ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రులుగా, ప్రధానమంత్రిగా మరియు రాష్ట్రపతిగా తమ యొక్క పాత్రలని ఎన్నుకొని చక్కని వేషధారణల తో హావ భావాలతో విద్యార్థులని ఆకట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవితంలో ఎలాంటి అనుభవం లేకుండా ఇలాంటి పాత్రని పోషిస్తున్నప్పుడు భయము లేకుండా పాత్రల యొక్క గౌరవం కాపాడుతూ ఉన్నతంగా ఉత్తమంగా పాత్ర నిర్వహించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు చాలా అద్భుతంగా తమ యొక్క పాత్రలను హావభావాలతో ప్రదర్శిస్తూ అందరిని మంత్రముగ్ధులను చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వపరీపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ప్రీతమ్, విద్యాశాఖ మంత్రిగా ఋషికీర్తన, కలెక్టర్ గా గౌతం బాలాజీ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ గా హంపి, ఆర్డిఓగా మంజునాథరెడ్డి, డీఈవోగా మహాలక్ష్మి, ఎమ్మార్వో గా సింధూరి, డైరెక్టర్ గా నజీరుద్దీన్, ఎంఈఓ గా ఉదయ్, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్ర లను పోషించి అలరించారు. కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మా రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

**కొండ మల్లె పల్లి ప్రబాత వార్త ఫిబ్రవరి 15**



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవలాల్ మహారాజ్ 286వ జయంతిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలు నాయక్,ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సేవా లాల్ మహారాజ్ చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు . తద్దనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి మల్లెల గుట్టపై ఉన్న బంజారా భవన్ దగ్గర భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పిఎస్సిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు,బక్కులు, బూడిద మల్లేష్, మండల కేంద్రంలోని ఉన్న బంజారా మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డ్ సభ్యులు 26 గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన బంజారా నాయకులు, బావోజీలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలి

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 15**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ప్రజలకు సేవ చేసే నిజమైన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారని నార్కట్‌పల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి అన్నారు. శనివారం ఖమ్మంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాని వెళుతున్న ఆమెకు నార్కట్‌పల్లి శివారులో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.



## నేరాలు-దారుణాలు

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి

**15 ప్రభాతవార్త**

మండలంలోని లింగంపల్లి గ్రామంలో నడ్డి గోవిందు గేదె శనివారం విద్యుత్ ఘాతంతో మృతి చెందింది.. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం తమ పశువులపాక వద్ద ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో శనివారం తెల్లవారుజామున గేదె తాడు తెంచుకొని బయటకు వెళ్తుండడంతో ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ తీగ గేదె కాలుకు తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ. 60వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. తమని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

# నమిలలో తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

**రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవా ర్త**





రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాల సిద్ధులు గౌడ్ శనివారం ఉదయం తాటి చెట్టు పైనుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కిన పాల సిద్ధులు గౌడ్ ప్రమాదవశాత్తు జారీ చెట్టుపైనుండి కిందపడ్డాడు. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. పాల సిద్దులు గౌడ్ కు భార్య స్వాతి, ఇద్దరు కుమార్తెలు సిర, భావ్య, కుమారుడు రుద్ర గౌడ్ లు ఉన్నారు. కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న పాల సిద్ధులు గౌడ్ మృతిచెందడంతో గ్రామంలోని గౌడ సంఘం కులస్తుల తో పాటు, గ్రామ ప్రజలందరూ కంటతడి పెట్టుకున్నారు. గీత కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం తగు సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

# కవితకు ఘన స్వాగతం పలికిన నాయకులు

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 15**



నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు చిట్యాల నార్కట్‌పల్లి బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన బిసి సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశానికి వెళుతున్న ఆమెకు నార్కట్‌పల్లి శివారులో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఘనంగా స్వాగతంపలికి సన్మానం చేశారు.స్వాగతం పలికిన వారిలో బిఆర్ఎస్ పార్టీనాయకులు దుబ్బాక శ్రీధర్, మట్టిపల్లి రాజు, మేకల రాజిరెడ్డి,వడ్డెపల్లి నాగరాజు,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.

# సమిష్టిగా పని చేసి పార్టీని బలోపేతం చేద్దాం

**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీని వీడిన నేతలంతా తిరిగి సొంతగూటికి రావాలని, సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం దుర్గాపురం లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్ అలవాల అపర్ణ వెంకట్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచినా, ఓడినా నిత్యం అందు బాటులో ఉండే నాయకుడి ని పోగొట్టుకున్నందుకు ప్రజలందరూ బాధ పడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అంటూ ఆత్రుతతో ఎదురు చూడడంతో పాటు పార్టీని వీడిన నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సర్వేల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మభ్యపెడుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. పార్టీని వీడిన నాయకులంతా తిరిగి వచ్చేయాలని అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్



ప్రభుత్వాన్ని గద్దె దించుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మామిడి రామారావు కందుల చంద్రశేఖర్, కార్ల సుందర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ దొంగరి శ్రీను, అభిదర్ నాయుడు, కృష్ణ, వెంకటనారాయణ, హుస్సేన్, ఎలుగురి హరి, తిరపయ్య, మణికంత, భూమా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*కోదాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:*



సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులు బంజారా పాటలకు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, డాక్టర్ దశరథ నాయక్, ఎమ్మార్వోలు హిమబిందు, సరిత, వాజీద్, ఎండిఓ రామచంద్రరావు, కమిటీ అధ్యక్షులు బానోతు బాబు నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రవి నాయక్, మాలోత్ సైదా నాయక్, బర్మావత్ రాజు నాయక్, బానోతు నందాలల్ నాయక్, హాజీ నాయక్, హనుమాన్ నాయక్, రాము నాయక్,భవ సింగ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం పొడిగింపు హర్షనీయం

*కోదాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74 ను జారీ చేసిన నేపథ్యంలో కోదాడ నియోజకవర్గం లో ఉన్న పి ఎస్ సి ఎస్ చైర్మన్లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో శనివారం ఎమ్మెల్యే నివాసగంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు చైర్మన్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆరు నెలలు పొడిగించడం అభినందనీయమని అన్నారు. నల్గొండ డిసిసిబి సహకారాలతో సహకార సంఘాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామన్నారు. సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..ఈ



కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య,కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, అనంతగిరి చైర్మన్ డేగ బాబు, కోదాడ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, చిలుకూరు చైర్మన్ జనార్ధన్, నడిగూడెం చైర్మన్ కొల్లు రామారావు, బేతవోలు చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల నమోదు తనిఖీ



**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి ఇంటర్నల్ మార్కుల నమోదుపై ఉపాధ్యా యులు శనివారం తనిఖీ చేశారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, బోటనీ, భౌతిక శాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి వేసిన మార్కులను పరిశీలించారు. జాబితాలో వేసిన మార్కులు రికార్డుల్లో వేసిన మార్కులు సక్రమంగా ఉన్నాయా లేదా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు కలుసుకుని ఇచ్చారు. ఒక్కొక్క సబ్జెక్టులో ఇంటర్నల్ మార్కులు 20 నమోదు చేయగా పూర్తిస్థాయిలో జాబితాలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, టీం సభ్యులు శ్రీనివాస్, కరుణాకర్, శోభన్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు వసూలు చేయాలి అదనపు కలెక్టర్ పి రాంబాబు

**మునగాల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఇంటి పన్నులు వసూలు చేయాలి అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.మండల పరిధిలోని బరాఖతు గూడెం గ్రామ పంచాయతీ ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో 100 ఇంటి పన్ను వసూలు చేసే విధంగా కార్యదర్శులు పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా పన్నులు చెల్లించి ప్రజలు సహకరించే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు.అనంతరం నర్సరీని పరిశీలించారు. హరితహారం మొక్కలు అందించే విధంగా ఉపాధి హామీ సిబ్బంది బాధ్యతగా పని చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు,ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీవో శైలజ , ఆర్ఐ రామారావు, కార్యదర్శి శ్వేతా తదితరులు పాల్గొన్నారు






## సమీకృత వ్యవసాయంపై శిక్షణ

**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని దినములు పూర్తి చేసిన వారికి గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్థానిక రైతు వేదికలో



శిక్షణ ఇచ్చారు. సమీకృత వ్యవసాయంపై వివరించారు. సమీకృత వ్యవసాయ పద్ధతులు అనుసరించే విధానంపై శాస్త్రవేత్తలు వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సిహెచ్ నరేష్, డిపిఎం బ్యాంకు లింకేజీ రత్తయ్య, నాగరాజు, శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలి అదనపు కలెక్టర్ పి రాంబాబు



**మునగాల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని ఆకుపాములలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. ఉపాధ్యా యుల పర్యవేక్షణలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించాల్సిన బాధ్యత ఉందన్నారు. భోజన సరుకులు నాణ్యతతో వాడి విద్యార్థులకు భోజనం సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యత వ్యవ హరించవద్దని హెచ్చరించారు. ఉపాధ్యాయులు విధిగా పాఠశాలకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజ నేయులు, మండల పంచాయతీ అధికారి ధార శ్రీనివాస్, ఆర్ఐ రామారావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మునగాల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఎన్నికల ముందు ఆటో కార్మికులకు కాంగ్రెస్ చేసిన వాగ్దానాల ప్రకారం సంవత్సరమునకు రూ 12000/లు వెయ్యిలు, చెల్లించాలని, వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, సిపిఐ జిల్లా నాయకులు సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ వర్కర్స్ ఫెడరేషన్ జేఏసీ సంఘాల పిలుపుమేరకు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విధానాల ఫలితంగా ఆదాయాలు తగ్గితే, నేటి ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా కార్మికులకు సంవత్సరమునకు రూ 12 వేల రూపాయలను వెంటనే అమలుపరచాలని కోరారు.వెంటనే ఆటో కార్మికులను ఆదుకోవాలని, ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ జానీ మియా, కృష్ణ,నారాయణ,ఎం కరుణాకర్,శ్రీను, దానియేలు, శివ, రాంబాబు, లింగయ్య, జనార్దన్ రెడ్డి, గోపి,కరుణాకర్, సతీష్,లాల్, రఫీ,లింగ రాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# పుట్టగూడెం తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*రాజాపేట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

దేశానికే ఆదర్శమని బోధనలు అన్ని వర్గాల వ్యక్తులకు మార్గదర్శకంగా నిలిచాయని నిర్వాహకులు రాంజీ నాయక్ చౌహాన్ అన్నారు. రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో సేవాలాల్ మహారాజ్ గుట్టపై గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సంతు సేవాలాల్ చరిత్ర పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. బంజారాలలో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన కొనియాడారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవమైన మెరమ్మ యడి కి గ్రామంలోని మహిళలందరూ కలిసి వేప కొమ్మలు పసుపు నీళ్లతో బంజారాల వేషధారణలో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారికి జలాభిషేకం చేసి తమ దేవుడిలా కొలిచే సేవాలాల్ మహారాజ్ కి గ్రామస్తులు భోగ్



బండార్ హోమం చేశారు. ఈ కార్యక్రమంలో గోర్సిక్ వాడి మోటివేషన్ సేవాలాల్ సేన అధ్యక్షులు రాములు నాయక్ గ్రామ పెద్ద మనిషి లచ్చు నాయక్ రాజపేట మండలం తాసిల్దార్ దామోదర్ మండల ఎం పి ఓ కిషన్ స్పెషల్ ఆఫీసర్ చంద్రారెడ్డి ఏ ఎస్ ఐ ప్రకాష్ ఆర్ ఐ పంచాయతీ కార్యదర్శి శశికాంత్ గౌడ్ సేవాలాల్ జయంతి కార్య నిర్వాహకులు రాంజీ నాయక్ చౌహన్ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*




యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్ ను శనివారం నిర్వహించారు. తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజ్ విద్యార్థులు వెయ్యముల అంజలి, ఆకుల పూజ, దాసారం రాధిక, గుండెబోయిన భార్గవి, గౌరబోయిన ప్రవల్లిక లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు .యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు కెప్టెన్గా ఎయ్యాముల అంజలి నియమించినట్లు తెలిపారు .వీరు ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు

# గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య కార్యక్రమం

*రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

రాజపేట రైతు వేదికలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మాట్లాడుతూ గ్రామంలో గల సహజ వనరులు వాటి వినియోగం, మౌలిక సదుపాయాలను, పంటలను, పరిస్థితిలను, సమస్యలు సాధ్యమైన పరిష్కారాలు ఇతర అంశాలను గ్రామస్తుల, రైతుల, అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజిక పటం, చపాతీ పటం, సమస్యల పరిష్కార చెట్టు, కాలక్రమం, వనరుల పటం, ప్రధాన్యత ర్యాంకింగ్, కాలానుగుణ విశ్లేషణ పటాల ద్వార వ్యవసాయ కళాశాల విద్యార్థినులు వివరించారు. రాజాపేట గ్రామంలో స్ఫూర్తి , స్రవంతి, నిషిత , నజ్రాన గ్రామంలో మొదలగు విద్యార్థినులు వివరించారు. ఈ కార్యక్రమాంతరం, రాజాపేట గ్రామ వ్యవసాయ విద్యార్థినులు వరిలో



అధిక దిగుబడికి పాటించాల్సి న మెళకువలను రైతులకు, గ్రామస్తులకు శిక్షణా కార్యక్రమం ద్వారా వివరించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. బి. అనిల్ కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్, గ్రామ అభ్యుదయ రైతులు జస్వంత్, సిద్ధులు , శ్రీశైలం , ఉమేష్ , ఉపేందర్ , ఏఈఓ అంజయ్యలు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు కె . స్ఫూర్తి జి . స్రవంతి టీ . నిషిత ,నజ్రానా లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని నెమరగొముల సమీపంలో గల మీది తండాలో పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దిరావత్ వెంకటేష్ నాయక్, వైస్ చైర్మన్ రమావత్ కిషన్ నాయక్, నాయకులు కురుమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కంచల మైసమ్మ దేవి బ్రహ్మోత్సవాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



మండలంలోని నెమరగొముల సమీపంలో గల మీది తండా పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. వందల సంవత్సరాల క్రితం వెలిసిన అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం శాశ్వత ధర్మకర్తలు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ఆలయంలో శనివారం గణపతి పూజతో ఉత్సవాలను ప్రారంభించారు ఆదివారం కంచల మైసమ్మ అమ్మవారికి మీది తండ తో పాటు నెమరగొముల గ్రామం ప్రజలు భక్తులు అమ్మవారికి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యాలు సమర్పిస్తారు. దేవాలయం అభివృద్ధి కొరకు అవుషాపూర్ గ్రామానికి చెందిన కవాడి వామన్ రెడ్డి 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత ధర్మకర్త పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ వెంకటేష్ నాయక్ వైస్ చైర్మన్ రమావత్ కిషన్ నాయక్, సంకూరి బాలయ్య సుంకరి యాదిరెడ్డి ఆముదాల చంద్రయ్య, కురిమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్, ఆముదాల రవికుమార్ గౌడ్, వంగూరి జంగయ్య యాదవ్, కొలిచెల్మె బాలరాజు, వంగూరి శివకుమార్, మెట్టు శ్రీకాంత్, చందర్ నాయక్, సురేష్, పరమేష్, జగన్, భత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కైలాసపురం వార్షికోత్సవానికి రావాలంటూ మంత్రి పొన్నంకు ఆహ్వానం

*, ఫిబ్రవరి 15 రాజాపేట ప్రభాతవార్త*

కైలాసపురం వార్షికోత్సవానికి రావాలంటూ మంత్రి పొన్నంకు ఆహ్వానం హుస్నాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో పత్రిక అందజేసిన అంజయ్య స్వామి రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కైలాసపురం



ఆలయ అర్చక స్వాములు అంజయ్య స్వామి శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో కైలాసపురం ఆలయ అర్చక స్వాములు ఈనెల 23వ తేదీన జరిగే ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేయగా తప్పక హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు. మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కైలాసపురం ఆలయ అర్చక స్వాములు అంజయ్య స్వామి శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో కైలాసపురం ఆలయ అర్చక స్వాములు ఈనెల 23వ తేదీన జరిగే ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేయగా తప్పక హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు.

# గ్రామీణ వైద్యులకు అవగాహన

*గుండాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మండలం గ్రామీణ వైద్యులకు నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ , మాత్రిక సంతాన సాఫల్య కేంద్రం హాస్పిటల్స్ వారిచే గుండాల మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర, ప్రదీప్, మరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రావు, గ్రామీణ వైద్యుల మండల శాఖ అధ్యక్షులు పొడి శెట్టి వెంకన్న, ప్రధాన కార్యదర్శి సోమలింగాచారి ,జిల్లా ఈసీ మెంబర్స్ శ్రీనివాస్, యాదగిరి, గ్రామీణ వైద్యులు ఆనంద్, రమేష్, కొండలరావు, మధు ,సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని శనివారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద సంత్ సేవాలాల్ చిత్రపటానికి నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు లావుడ్యా శీనునాయక్ ,మలోతు శంకర్ నాయక్, అబినాయక్, శ్రీరామ్ నాయక్, బాలకృష్ణ, వినయ్, కిరణ్, హరి తదితరులు పాల్గొన్నారు



# వ్యక్తిగత విషయాలను రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం

...మతి భ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దు

...పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

....మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం



*చండూరు రూరల్,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:* వ్యక్తిగత పంచాయతీలను రాజకీయాలకు వాడుకోవాలని చూడటం దురదృష్టకరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక సాధారణ ఆటోమొబైల్ వ్యాపారం చేసే మహేష్‌పై దౌర్జన్యంగా దుర్భాషలాడి విచక్షణా రహితంగా కొట్టి, చంపుతామని బెదిరించి భయ భ్రాంతులకు గురిచేసిన బిఆర్ఎస్ నాయకులు అన్నెపర్తి శేఖర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా అరెస్టు చేస్తే ,మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పోలీసులను అభినందించకుండా, దీనిని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆపాదిస్తూ రాజకీయాలకు వాడుకోవాలని చూడటం దురదృష్టకరమన్నారు. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బెదిరించి తప్పుడు కేసులు పెట్టించి పార్టీలో చేర్చుకున్నారు, ఇప్పుడు మీరంటున్న బిఆర్ఎస్ నాయకులు అన్నెపర్తి శేఖర్ ఏ పార్టీలో కౌన్సిలర్‌గా గెలిచాడో అప్పుడే మర్చిపోయారా అని గుర్తు చేశారు. మీరు చేసిన విదంగా అందరూ చేస్తారనుకోవడం మీ మూర్ఖత్వమని మాజి ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పదవులు పూచికపుల్లతో సమానమని అన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలు తెచ్చి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని నియోజకవర్గ ప్రజల కాళ్లవద్దకు తెచ్చి ,నియోజకవర్గ అభివృద్ధి కోసం సుమారు 500 కోట్లకు పైగా నిధులు తెచ్చారన్నారు. ఆయన ఏ పదవి అడగలేదని, కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం పిలిచి మంత్రి పదవి ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారన్నారు. గత పార్లమెంటు ఎన్నికలముందు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇంటికి వచ్చి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం చెప్పిన విషయాన్ని తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని, అధికారం లేక పోయేసరికి మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కోమటిరెడ్డి అభిమానులు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజి మండల అధ్యక్షుడు ఎండి ,గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు, కడారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




## మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన ...ఎమ్మెస్పి మండల నాయకులు



**మర్రిగూడ,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఏబిసిడి వర్గీకరణకోసం గత 30ఏళ్లుగా పోరాడి విజయం సాధించిన మంద కృష్ణ మాదిగను పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం ఆయన నివాసంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్ మాదిగ, ఎమ్మెస్పీ మర్రిగూడ మండల అధ్యక్షుడు మైలారపు రాజు మాదిగ ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్, నడిమింటి జంగయ్య మాదిగ, స్మార్ట్ కిరణ్ మాదిగ, శరత్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మగాని ధర్మభిక్షం పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

*మర్రిగూడ,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:* స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు ,నల్లగొండ మాజి పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా సిపిఐ మర్రిగూడ మండల కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి ,గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తికోసం తెలంగాణ విముక్తి కోసం ధర్మభిక్షం పోరాటం నిర్వహించారన్నారు. పేద మద్యతరగతి ప్రజల హక్కుల



కోసం పోరాటం నిర్వహించారని, ఆయన పోరాటాన్ని విద్యార్థులు ,యువకులు స్ఫూర్తిగా తీసుకోవాలని ,సమాజంలో అనగారిన ప్రజలకోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, ఎరుకల యాదయ్య, కౌన్సిల్ సభ్యులుఆకుల వెంకట్రామ్, మాదగోని నరసింహ, కర్నాటి అంజయ్య, యాదయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

...కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి



**చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:** దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, చింతపల్లి మాజి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి బాబా దేవాలయంలో స్వామివారిని శనివారం కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవ దర్శనం మనసుకు ఆహ్లాదాన్ని, సంతోషాన్ని కలిగించిందన్నారు. కొత్త ఉత్సాహం, ఉత్తేజం నిలువెల్లా నింపిందని ,దైవ సన్నిధి మా అందరికీ మధురానుభూతిని కలిగించిందన్నారు. షిరిడికి వెళ్లి బాబాని దర్శించుకున్న అనుభూతి కలిగిందని అన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బిజెపి ఫైర్

*చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మోదీ బిసి వ్యతిరేకి కాబట్టే కేంద్ర ప్రభుత్వం కులగణన ఊసెత్తడంలేదని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించడం ,రేవంత్ ప్రధానిపై చేసిన వ్యాఖ్యలపై చింతపల్లి మండల బిజెపి నాయకులు ఫైరయ్యారు. శనివారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, 2001లో మోదీ గుజరాత్‌లో సిఎం అయ్యారని, కానీ 1994లో గుజరాత్‌లోని అప్పటి కాంగ్రెస్ మోదీ కులాన్ని బిసిల జాబితాలో చేర్చిందని అన్నారు. మోదీపై సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని పేర్కొన్నారు. సిఎం తన స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ,అవగాహన లేని వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రేవంత్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని సూచించారు. ప్రధాని కన్వర్టెడ్ బిసి అంటూ రాహుల్ గతంలో చేసిన కామెంట్‌నే రేవంత్‌రెడ్డి రిపీట్ చేస్తున్నారని బిజెపి విమర్శించింది. మోదీ కులంపై మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ కులం ఏమిటో, మతం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుకడపు రామకృష్ణ, జిల్లా జనరల్ సెక్రటరీ చెనమోని రాములు, వెన్నం శేఖర్, శివకుమార్, బొడ్డు మహేష్, సైదులు, తదితరులు ఉన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*



ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కిందపడి తీవ్రగాయాలై హైదరాబాద్ లోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కొమ్మగోని శంకరయ్య గౌడ్ ను భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ శనివారం ఆసుపత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. అలేటి శ్రీనివాస్ గౌడ్ తో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గుండ్రాంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్, నాయకులు మొహమ్మద్ జావేద్, ఉప్పాగుల నాగరాజు గౌడ్, ఉయ్యాల ప్రశాంత్ గౌడ్, అంతటి నరేష్ గౌడ్ ఉన్నారు.

## వైద్య సిబ్బందికి టిబి నిర్ధారణ పరీక్షలు

*నాంపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆశ కార్యకర్తలకు టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జిల్లా టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాలమేరకు మండల వైద్యాధికారులు డాక్టర్ ఇశ్రత్, డాక్టర్ భవాని సాగర్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. టిబి ఉన్న కుటుంబాలకి కూడా పరీక్షలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. టిబి నిర్ధారణ పరీక్షలలో 30 మంది ఆశలు పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇశ్రత్ మాట్లాడుతూ నాంపల్లిని టిబి ఫ్రీ మండలంగా తీర్చి దిద్దడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంజలి, సైదులు, ఎంఎల్ఎఫ్‌లు కళ్యాణి, ప్రశాంతి, డాక్టర్ దువ్వ నవీన్, ఎఎన్ఎంలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేన్యతండా గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్‌సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులోని ఆంజనేయ సనఆవమి దేవాలయంవద్ద బంజారా పెద్దలు హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో దేన్యతండా గ్రామశాఖ అధ్యక్షుడు రామవత్ శ్రీనివాస్‌నాయక్, రామావత్ హరినాయక్, మోత్య నాయక్, బగ్గు ,రామావత్ నగేష్‌నాయక్, ధర్మనాయక్, జగన్ నాయక్, బాసునాయక్, హనుమాన్ నాయక్, హేమ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# 20న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

ఏ. ఐ. కె . ఎం. ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 15** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.ఈనెల 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పిలుపు నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మార్క భవన్ లో 20 అయినా చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించిఅనంతరం మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, ఏ.ఐ.కె.ఎం. ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే ఇల్లులేని పేదలందరికీ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.షరతులు లేకుండా రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా15 వేలు, కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం కలిపి ఇవ్వా లన్నారు. ఇవేకాక 420 హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచి వాటి ఊసెత్తడం లేదన్నారు. రోజుకో పార్టీలు మారే దొంగలను పార్టీలో చేర్చుకోవడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనేక అవకతవకలకు



పాల్పడుతున్నారని విమర్శించారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పంటలు సరిగా పండక పెట్టుబడులు రాక అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా పోరా టాలను ఉధృతం చేస్తామన్నారు. ఇందుకోసం ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు, గజ్జి రవి, పుట్ట సత్తయ్య,చెరుకు సైదులు, బండారు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## పన్నాల మల్లారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త. ఫిబ్రవరి 15*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 08వ వార్డుకి చెందిన పన్నాల మల్లారెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనారాయణ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## బుల్లెట్ బండి నడుపుతున్నాడని... దళిత విద్యార్థి చేతులు నరకడం దాష్టీకం

విద్యార్థి చేతులు నరికిన యువకులను కఠినంగా శిక్షించాలి

అయ్యస్వామికి రూ.10కోట్లు పరిహారం ఇవ్వాలి

తెవ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** తమిళనాడు రాష్ట్రం శివగంగై జిల్లా మానామదురైకి చెందిన దళిత విద్యార్థి అయ్యస్వామికి బుల్లెట్ బైకు ఉండటం.. మరో సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు యువకులకు కంట గింపుగా మారి అయ్యస్వామి రెండు చేతులను నరికివేయడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ( తెవ్యకాసం) రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా దళితులను మనుషులగానే చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్షతను రూపుమాపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాడని, మూడోసారి అధికారం చేపట్టాక దళితులపై దాడులు మితిమీరుతున్నాయని అన్నారు. మనుధర్మ శాస్త్రం సూచించిన వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నాడని, మతపరమైన దాడులపై స్పందించినంత వేగంగా కులోన్మాద దాడులపై పాలకులు ఎందుకు స్పందించడం లేదో చెప్పాలని



డిమాండ్ చేశారు. బుల్లెట్ బైక్ పై తిరిగే అర్హత దళితులకు లేదా, రాజ్యాంగం లోని హక్కులు దళితులకు వర్తించవా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు న్యాయవ్యవస్థ త్వరితగతిన శిక్ష విధించకపోవడంతోనే దళితులపై ఆధిపత్య కులాలు దాడులు ఎక్కువై తున్నాయని, దళిత విద్యార్థి అయ్యస్వామి చేతులు నరికిన ఆధిపత్య వర్గాల యువకులకు వెంటనే కఠినమైన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నిస్వార్థ ప్రజా సేవకుడు ధర్మభిక్షం గౌడ్

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్



**చిట్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** దున్నేవాడిదే భూమి అన్నట్టుగా గీసేవాడిదే చెట్టు అన్న నినాదం చెప్పి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు ధర్మభిక్షం గౌడ్ అని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల పురపాలికలోని కనకదుర్గమ్మ ఆలయ కూడలిలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మభిక్షం గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జైలు జీవితం గడిపి, నైజాం ప్రభుత్వాన్ని గద్దించడంలో ఆయన కీలక భూమిక పోషించాడన్నారు. గీతకార్మికుల సమస్యల కోసం అనునిత్యం పోరాడిన గొప్ప ఆదర్శ నాయకుడని పేర్కొన్నారు. సిద్ధాంతాలను చెప్పడమే గాక స్వయంగా ఆచరించే వ్యక్తి ధర్మభిక్షం అని ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. గీత కార్మికులందరికీ కాటమయ్య కిట్లు అందజేయాలని, దరఖాస్తు చేసుకున్న కొత్త సొసైటీలకు వెంటనే లైసెన్సులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్.కే షరీఫ్, చిట్యాల గీత సొసైటీ అధ్యక్షుడు కూనూరు అంజయ్య గౌడ్, గీత పనివారల సంఘం నాయకులు పొన్నం లక్ష్మయ్య, పంతంగి వెంకన్న గౌడ్, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, కూనూరు మారయ్య, శంకర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు వంటలు నేర్చుకోవాలి

మున్సిపల్ కమిషనర్ పి. వీరేందర్

**చిట్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు వంటలు కూడా నేర్చుకుంటే జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని చిట్యాల



మున్సిపల్ కమిషనర్ పి.వీరేందర్ పేర్కొన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల వంటకాలు తయారుచేసి ప్రదర్శించారు. ఆహారపదార్థాలను తయారు చేసిన విధానాన్ని ఆయన విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శనలో పెట్టిన ఆహార పదా ర్థాలను రుచిచూసి చిన్నతనంలోనే రుచికరమైన వంటలను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఫుడ్ ఫెస్టివల్ లో రుచికరమైన ఉత్తమ వంట కాలను తయారుచేసి ప్రదర్శించిన విద్యార్థులకు ఆయన బహు మతులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి ఉపయోగపడే అంశాలను కూడా పాఠశాలల్లో బోధించాలని సూచించారు. జీవితంలో విద్య ఎంత అవసరమో, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు కూడా అంతే అవసరం అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీమున్నీసా బేగం, ఎం. ధనలక్ష్మి ఎస్.జ్యోతి, పి. స్వాతి, పి. రమాదేవి, ఎం. మాధవి, జుబేదా, కే. మోనిక, సిహెచ్. ప్రసన్న, ఎస్. స్వప్న, జి. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీసీసీ మాజీ కార్యదర్శి గౌరయ్యకు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*



జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) మాజీ కార్యదర్శి శివశెట్టి గౌరయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జేఎస్.కే ఫంక్షన్ హాలులో ఆయన కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఆపార్టీ శ్రేణులతో కలిసి గౌరయ్య చిత్ర పటానికి పూలువేసి అంజలి ఘటించారు. తన కుటుంబానికి సానుభూతి తెలిపారు. గౌరయ్యతో ఉన్న అనుబంధాన్ని, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు బత్తుల మల్లేష్ గౌడ్, సింగిల్విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, దేవాలయ చైర్మన్ బండ లింగస్వామి, మాజీ చైర్మన్ కమాటి లింగయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బ పద్మ కుమారస్వామి, గోపగోని లింగస్వామి, రెడపాక యాదయ్య, మిద్దెల మధు, జవాజి శేఖర్, శివశెట్టి భాస్కర్ పాల్గొన్నారు.




# మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ. ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 15*






నల్లగొండ కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధిక చట్టం శివీలీబీ తిదిగి 2013 పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం ఉద్దేశించి,ముఖ్య అతిధి జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ చట్టం గురించి ప్రతి ఒక్క మహిళ ప్రతి ఒక్క ఎంప్లాయర్ తెలుసుకుని ఉండాలి వారి కార్యాలయ పరిధిలో ఇంటర్నల్ కమిటీ తప్పకుండా ఏర్పాటు చేయాలనీ, అలాగే అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, వేధింపులకు గురి అయితే భయపడి దాచకుండా తప్పకుండా కంప్లైంట్ చేసే విధంగా మహిళలకి అవగాహన కల్పించాలి ధైర్యం ఇవ్వాలి, అని అన్నారు, చట్టాన్ని తప్పుగా కూడా ఉపయోగించవద్దని ఆడ పిల్లలు ఎంతో కష్టపడి చదువుకుని ఈ స్థాయికి వచ్చినంక కూడా వేధింపులు ఎదుర్కోవడం అంటే చాలా బాధాకరమైన విషయం. మన ఇంటి నుండే ఆడ మగ పిల్లలు ఇద్దరిని సమానంగా పెంచాలి సమాన న్యాయం గురించి నేర్పించాలి అని అన్నారు. డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ దీప్తి మాట్లాడుతూ చట్టం 2013లో పార్లమెంట్ ఆమోదించడం జరిగినదనీ చట్టం గురించి వివరంగా చెప్పారు అలాగే ఈ చట్టం పట్ల విస్తృతమైన ప్రచారం నిర్వహించాలిఅని అన్నారు,జిల్లా సంక్షేమ అధికారి కె వి కృష్ణవేణి మేడం మాట్లాడుతూ లిదిదిను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసాము ।దిది లను అన్ని మండల మరియు పదిమందికి మించి పని చేస్తున్న పని ప్రదేశాలలో ఏర్పాటు చేశాము మండల స్థాయిలో నోడల్ ఆఫీసర్స్ నీ నియమించి అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ఈ చట్టం ఉపయోగించుకునే విధానం పట్ల అవగాహన కల్పించడం జరిగినది అని అన్నారు , ఈ కార్యక్రమంలో సీఈఓ జిల్లా పరిషత్ డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ పిడి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ డబ్ల్యు ఐ డి సి డిప్యూటీ సీఈఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంటర్నల్ కమిటీ మెంబర్స్ టిడిపి వాళ్ళు సూపర్వైజర్లు పాల్గొన్నారు

# ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా సైఫ్, కిరణ్ లు ఎన్నిక

*నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 15*





భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్లగొండ డివిజన్ మహాసభ సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ మహాసభల్లో నూతనంగా నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు యం ఏ సైఫ్, మారుపాక కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ 19 మంది తో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష కార్య దర్శులు సైఫ్, కిరణ్ లు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మరియు డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా రంగ సమస్యలపై అధ్యయనం చేసి డివిజన్ పరిధిలోని పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మరియు ప్రభుత్వ విద్య సంస్థలో విద్యార్థులకు కావలసిన కనీస మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. ప్రస్తుతం మొత్తం పరీక్షల సమయం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా విద్యాశాఖ అధికారులు ఆ విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షలు ఎలాంటి అవకతకులకు విద్యార్థులను ఇబ్బంది కి గురిచేసి విద్యా సంస్థలపై ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేటు కళాశాలలో విద్యార్థులు ఫీజులు కట్టాలని, ఫీజులు కడతేనె హాల్ టికెట్లు ఇస్తామని ఇబ్బందులకు గురి చేస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కమిటీ ప్రత్యక్షమైన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నల్గొండ డివిజన్ అధ్యక్ష కార్య దర్శులుగా మా పై నమ్మకంతో ఎన్నుకున్న మహాసభ ప్రతినిధులకు జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్య రంగా అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వ హిస్తామని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఇస్ నెంబర్ వన్ టూ తక్షణమే విడుదల చేయాలని ఈ సమస్యలపై జిల్లా కేంద్రంలో నల్గొండ డివిజన్ అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని సందర్భంగా తెలియజేశారు.

# జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ కనబరిచిన నల్లగొండ విద్యార్థి రా రి శెట్టి రుత్విక్ మనీ సాయి

*నల్గొండ. ప్రభాతవార్త ఫిబ్రవరి 15*



నల్లగొండ పట్టణానికి చెందిన మురారిశెట్టి రుత్విక్ మణి సాయి జెఇఇ మెయిన్స్ 2025 మొదటి సెషన్ ఫలితాలలో 99.97 శాతంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. హైదరాబాద్ నారాయణ కళా శాల లో ప్రస్తుతం ఇంటర్మీడియట్ అభ్యసిస్తోన్న మణిసాయి ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు దాని కుటుంబ సభ్యులు సంబంపడుతు న్నారు. మణిసాయి తల్లి, తండ్రులు ఇద్దరూ శ్రీనివాస్, రాధాకుమారి లు ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం గమనార్హం.మణిసాయి అత్యున్న తమైన ర్యాంక్ సాధించాలని కళాశాలు యాజమాన్యం, తల్లి తం డ్రులు ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు మని సాయికి అభినందనలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*పెద్ద అడిశర్లపల్లి, 15 పిబ్రవరి, ప్రభాతవార్త:*



బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలను ఉమ్మడి పిఏపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గూరి వల్లపురెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు యెల్గూరి వల్లపురెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం సంతు లాల్ సేవా మహారాజ్ ఎంతో కృషి చేసిన మహనీయుడని ఆయన కొనియాడాను, కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మాద సుధాకర్ గౌడ్, ఎర్ర యాదగిరి, జటావత్ నరేందర్ నాయక్, రాయన బోయిన శీను,మన్యనాయక్, నర్సినాయక్, కోటినాయక్, ఆర్. దామోదర్, రమణ పల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్

*దేవరకొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:*



గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని సమాజ శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేశారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు. అహింస, శాంతి ప్రేమ మార్గాలను ఆయన చూపారని సంతు సేవాలాల్ బాట అందరికీ ఆదర్శనీయమన్నారు. సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గిరిజనులకు ఈ సందర్భంగా సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేముల రాజు, రామావత్ రమేష్ నాయక్, నీల రవికుమార్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసి రామ్, పొట్ట మధు, మాకం చంద్రమోళి, లక్ష్మణ్, బాబా, అఫ్రోజ్, జమీర్ బాబా, గండూరి లక్ష్మణ్, గణేష్, సంతోష్, నాగేంద్ర, శివ తదితరులు ఉన్నారు.

# విధి నిర్వహణ లో మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు 20 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.

**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 15** శనివారం స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్ వద్ద రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నిన్న విధి నిర్వహణలో మరణించిన మెదక్ జిల్లా చేగుంట మండల ఉద్యోగులు దేవసోత్ రమేష్ నాయక్, ఎర్ర శ్రీనివాస్ ఇద్దరు సీఆర్పీ లకు కొవత్తులతో నివాళులు అర్పించారు. నిన్న కాంప్లెక్స్ లో విధులు నిర్వహించిన అనంతరం మండల విద్యా వనరుల కేంద్రం కు వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సీఆర్పీలు మరణించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చనిపోయిన ఇద్దరు సీఆర్పీలు అత్యంత కడు పేదవాళ్ళు అని ఒకరికి ఇద్దరు , ఇంకొకరికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని ఇరు కుటుంబాలకు 20 లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రకటిస్తూ , వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.గత 1415 సంవత్సరాలుగా, విద్యా శాఖకు ఎన్నో సేవలు చేస్తూ,చాలీ చాలని వేతనాలతో, కుటుంబాలను ఈడుస్తున్నా, ఏళ్ల తరబడి వెట్టి చాకిరీకి గురి అవుతున్న , సమగ్ర శిక్ష ఉద్యోగుల వెతలు ఈ ప్రజా ప్రభుత్వంలో తీరుతాయని అనుకున్నామని అవి నెరవేరక ఎంతో మనోవేదనకు గురి ఐతున్నమని వాపోయారు. ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన మాట ప్రకారం,, మరియు నాన్ ఫైనాన్షియల్ హామీలను వెంటనే అమలు పరచాలని కోరారు. ఈ కార్ర్యమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, ఎస్ బిక్షం, చరక వెంకట కృష్ణ, ఇటిక్యాల రమేష్, బొజ్జ శంకర్, లక్ష్మీ, శోభా,అజిమ్‌బాబా,జహంగీర్ భాష,ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# వరుస దొంగతనాలు చేస్తున్న మహిళల ముఠా అరెస్ట్

**రిమాండ్ రద్దీగా ఉన్న ప్రదేశాలే వీరి టార్గెట్**

**గతంలో పలు పోలీస్ స్టేషన్లలో**

**దొంగతనాల కేసులు నమోదు**

**కారు, బంగారు ఆభరణాలతో పాటు,**

**నగదు రికవరీ చేసిన డిసిపి రాజేష్ చంద్ర**



*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

రద్దీగా ఉండే ప్రదేశాలను ఎంచుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహిళల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల_సమావేశంలో డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ ఈనెల 11న భువనగిరి బస్టాండ్ లో బంగారు గొలుసు చోరీ చేసినట్లు కేసు నమోదు కాగా రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాలని పరిశీలించి విమానాస్పద వ్యక్తులని ఆధారంగా చేసుకుని విచారణ ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం బోనగిరి బస్టాండ్ లో విశ్వాసనీయ సమాచారం మేరకు బస్టాండ్ వద్ద ఉన్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకొని విచారించగా విజయవాడలోని రామవరప్పు పాడు మండల కేంద్రానికి చెందిన గండి కొండ దుర్గ, అలియాస్ నక్కదుర్గ, అదే గ్రామానికి చెందిన నక్క మంగ వెస్ట్ గోదావరి చింతల కొంటి గురువు మండలం వీరవసరం గ్రామానికి చెందిన విద్యార్థిని గండికోట లక్ష్మి, అదే గ్రామానికి చెందిన నక్క యోహన్ లు తెలియజేసినట్లు, పలు నేరాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వీరు గతంలో విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, కృష్ణ, జగిత్యాల, మహబూబాబాద్ జిల్లాలలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లినట్లు వెల్లడించారు. నేరం చేసే విధానం... ముగ్గురు మహిళలు ఒక యువకుడు కలిసి ఒక గ్రూపుగా తయారై కారులో వచ్చి రోడ్డు పక్కన పార్కింగ్ చేసుకొని రద్దీగా ఉండే ప్రదేశాలు అనగా బస్టాండు, బ్యాంకులు, రైతు బజార్లు, షాపింగ్ మాల్ ల వద్ద చిన్నపిల్లలను ఎత్తుకొని ముగ్గురు మహిళలు పథకం ప్రకారం దొంగతనం చేసి తిరిగి కారు వద్దకు చేరుకొని వెళుతున్నట్లు తెలిపారు . వీరి వద్ద నుండి 4.2 తులాల బంగారు పుస్తెలతాడు, 4 గ్రాముల వంకు, నాలుగు గ్రాముల బంగారు రింగుతో పాటు నగదు రికవరీ చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్ తరలిస్తున్నట్లు డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన భువనగిరి ఏసిపి రాహుల్ రెడ్డి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, ఎస్సై కుమారస్వామి, సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో పట్టణ ఏసీపీలు రమేష్, కొండారెడ్డి లు పాల్గొన్నారు.

# ఇసుకాసురుల పై చర్యలేవి

*మాడుగులపల్లి , ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.*

మండలం లోని, బొమ్మకల్ గ్రామానికి చెందిన, ఇసుకా సురులు, మిట్ట మధ్యాన్నం రెండు ట్రాక్టర్ లలో బొమ్మకల్ గ్రామానికి చెందిన వ్యక్తులు, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోయినా, దర్జాగా, బొమ్మకల్ నుండి ఇందుగుల మీదుగా మాడుగులపల్లి, వైన్స్ ఎదురుగా నిర్మాణం లో భవనం వద్ద అన్లోడ్ చేసి వెళుతున్నప్పటికి, వారిపై చర్యలు తీసుకునే వారెవరు లేరు,ట్రాక్టర్ లకు నెంబర్ ప్లేట్ పై, నెంబర్ కనబడకుండా,తెల్లని స్టిక్కర్ అతికించడం విశేషం, అతి వేగంతో, ఎదురుగా వచ్చే వాహనాలను లెక్క చేయకుండా, నడుపుతున్నట్లు, అందులో ఒకరికి మైనర్ ఉన్నట్లు వారికి లైసెన్సు లు కుడా లేనట్లు గ్రామస్తులు అంటున్నారు,జిల్లా ఎస్ పి, ఇసుక విషయం లో ఎలాంటి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలుంటయని హె చ్చరి ంచిన ప్పటికి, ఇసుకా సురులు రెచ్చి పోతుండడంతో, వారికి మం డలంలోని కొందరు అది . కారుల



అండ దండలుండటం వ లననే, వారు ఇసుక త రలి ంచగలుగు తున్నారేమో అని సం దేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా బొమ్మకల్ పాలేరు వాగునుండి జరిగే అక్రమ ఇసుక రవాణ ను అరికట్టాల్సి న బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్తులు తెలియచేస్తున్నారు.

# విమాన గోపుర మహాకుంభాభిషేకానికి ముమ్మర ఏర్పాట్లు

**-దేదీప్యమానంగా వెలుగొందుతున్న యాదగిరిక్షేత్రం**

**-19 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న కుంభాభిషేక మహోత్సవాలు**

**-రామానుజజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో క్రతువులు**

**-వివరాలను వెల్లడించిన ఈవో ఏ.భాస్కరరావు**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ దివ్య విమాన గోపురం బంగారు పనులు పూర్తి కావడంతో ఈనెల 19వ తారీకు నుంచి మొదలుకొని 23 వ తారీకు వరకు ఐదు రోజులపాటు మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏ.భాస్కరరావు వివరాలు వెల్లడించారు.ఈ ఐదు రోజులపాటు యజ్ఞ యాగాదులు నిర్వహిస్తూ ప్రత్యేక పూజలతో మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. 23వ తారీకు ఆదివారం ఉదయం 11:45 నిమిషాలకు స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారని,ఈ బంగారు గోపురం తయారీలో మొత్తం 65 కేజీల 84 గ్రాముల బంగారం వినియోగించినట్లుగా తెలిపారు. ఈ బంగారం వివిధ రూపాల్లో సేకరించి విమాన గోపురం బంగారు తాపడం పనులు పూర్తి చేసినట్టుగా తెలిపారు. ఇందుకుగాను భక్తుల నుంచి విరాళాలుగా 10 కేజీల 500 గ్రాములు బంగారం రాగా దేవస్థానంలో ఉన్న మూడు కేజీల 200 గ్రాముల గోల్డ్ బాండ్స్ ని విథడ్ర చేయగా భక్తులు హుండీలో వేసిన మిశ్రమ బంగారం 12 కేజీల 700 గ్రాములు స్వామివారి వెండిని బంగారం గా మార్చగా 8 కేజీల 600 770 గ్రాములు బంగారం వచ్చినట్లుగా తెలిపారు మరో 30 కేజీల 51 గ్రాముల బంగారం కొనుగోలు చేసినట్లుగా తెలిపారు. మొత్తం బంగారం తాపడానికి 65 కేజీల 84 గ్రాముల బంగారంతో 10753 స్క్వేర్ ఫీట్ల బంగారం గోపురం తయారుచేసినట్లుగా తెలిపారు. ఇందుకు గాను ఒక్కో స్క్వేర్ ఫీట్ కి 6 గ్రాముల చొప్పున బంగారం ఉపయోగించినట్లు వివరించారు. ఈ బంగారు గోపురం 50 సంవత్స రాల మన్నిక తో ఉంటుందని, ఈ పంచతల గోపురం 50. 5 అడుగుల ఎత్తులో ఉందని దేశంలోనే అతిపెద్ద బంగారు తాపడ గోపురం అని తెలిపారు. దీనితోపాటు




స్వామివారి గోపురం పై ఉన్న 39 కళాశాలకు బంగారుతపడం పనులు చేస్తున్నట్టుగా తెలిపారు. ఈ మహా కుంభాభిషేక మహోత్స వానికి సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ ఉన్నందున మహా కుంభాభిషేకానికి వచ్చే ప్రముఖుల కోసం పర్మిషన్ ఇవ్వాలని ఎలక్షన్ కమిషనర్కు దేవాదాయ శాఖ లేక రాసారని, కావున అందరూ ప్రముఖులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహా కుంభాభిషేక మహోత్స వం మొత్తం శ్రీశ్రీశ్రీ వనమాముల్లై పీఠాధిపతులు శ్రీ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా యాదాద్రి ఆలయ కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు. మహా కుంభాభిషేకం రోజు ఒక లక్ష మంది భక్తులకు పులిహోర ఉచితంగా ఇవ్వనున్నట్లు, ఈ మహోత్స వం జరిగే ఐదు రోజులపాటు ప్రతిరోజు 2000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూడలేని వారికోసం దేవస్థానం ఆవరణంలో మరియు పట్టణంలోని బస్టాండ్లలో భక్తులు రద్దీగా తిరిగే ప్రదేశాలలో ఎల్ఈడీలు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా భక్తులు ఈ కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలియజేశారు.

## వార్తా ప్రభావం

# రేషన్ కార్డు దరఖాస్తులకు తొలిగిన ఇక్కట్లు

**గుండాల మండలాన్ని యాదాద్రి జిల్లాలోకి మార్చిన సివిల్ సప్లై శాఖ**

*గుండాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:*



గుండాల మండలాన్ని సివిల్ సప్లై వెబ్ సైట్ లో యాదాద్రి భువనగిరి జిల్లాలో విలీనం చేస్తూ రాష్ట్ర సివిల్ సప్లై శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దిక్కుముక్కు లేని సర్కారు ఆదేశాలు, గెజిట్ నోటిఫికేషన్ జారీఆరేళ్లు అయిన మారని రికార్డులు అనే శీర్షికతో శనివారం ప్రచురితమైన ప్రత్యేక కథనానికి రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు స్పందించారు. ఎన్నో ప్రజా ఉద్యమాల ఫలితంగా తిరిగి యాదాద్రి జిల్లాలో విలీనమైన గుండాల మండలం ఆరేళ్ళు గడిచిపోతున్న నేటికి జనగామ జిల్లాలోని సి విల్ సప్లై అధికారిక వెబ్ సైట్ లో కనిపిస్తుండడంతో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్న లబ్ధిదారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని వార్తలో ప్రచురితమైన వార్త ప్రత్యేక కథనానికి జిల్లా సివిల్స్ పై అధికారులు తక్షణమే స్పందిస్తూ గుండాల మండలాన్ని తిరిగి యాదాద్రి భువనగిరి జిల్లాలో సివిల్ సప్లై అధికారిక వెబ్ సైట్ లో కి మార్చాలంటూ సివిల్స్ రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకుపోగా తక్షణమే సానుకూలంగా స్పందిస్తూ అధికారిక వెబ్ సైట్ లో మార్పులు చేశారు. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకునే లబ్ధిదారుల ఇబ్బందులు తొలిగిపోయాయి.

# క్షతగాత్రులకు పరామర్శ



*. మిర్యాలగూడ. ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ కేంద్రంలో శుక్రవారం ప్రమాదవశాత్తు బూడిదలో పడి గాయపడిన ఐదుగురు క్షేత్ర గా త్రులను శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలేపాటి పరామర్శించారు. హైదరాబాదులోని డిఆర్డిఓ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మిర్యాలగూడ, దామరచర్ల తహసిల్దార్లు ఎన్. హరిబాబు జవహర్ నాయక్ లతోపాటు వైటీపీఎస్, జెన్ కో,బిహెచ్ఈ ఎల్ అధికారులతో కలిసి పరామర్శించిన ఆయన బాది త కుటుంబాలతో మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరామన్నారు. అదేవిధంగా బాధ్యత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటూ సహాయం అందిస్తుందన్నారు.

## బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 103 జయంతి వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

నలగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు గీత కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన బొమ్మ గాని ధర్మం గౌడ్ జయంతి వేడుకలు పోచంపల్లి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్, తండ వెంకటేష్ గౌడ్, మక్తాల పోచయ్య గౌడ్, కందే యాదయ్య గౌడ్, చెరుకు అంజయ్య గౌడ్, బండి యాదగిరి గౌడ్, సారా బాలయ్య గౌడ్, కోయ్యాడ నరసింహా గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, తంతరపల్లి శ్రీనివాస్ గౌడ్, కట్కూరి పాండుగౌడ్, వేముల సుమన్ గౌడ్, కొండ యాదయ్య, తండ నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్‌సేవాలాల్ చూసిన మార్గంలో పయనించాలి

### ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు

### -బంజారాల వేషాదారణతో నృత్యాలు, అటపాటలతో భారీ ర్యాలీ

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్





మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గిరిజనుల అరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ 286వ జయంతి వేడుకలను శనివారం స్థానిక బంజారా భవన్‌లో మహబూబ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రభుత్వ పరంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి బంజారా భవన్ వరకుబంజారాల వేషాదారణ నృత్యాలు, అటపాటలతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలను అకట్టుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), సహచర ఎమ్మెల్యేలు వేముల వీరేశం(నకిరేకల్), మందుల సామేల్(తుంగతుర్తి)లతో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి మాట్లాడారు. బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగానిర్వహిస్తుందన్నారు. బంజారా లందరూ ఐక్యమత్యంతో తమ సమస్యల పరిష్కారం కొరకు సంత్‌సేవాలాల్ చూపిన మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు హరిబాబు, జవహర్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మాజీ ఎంపిపి నందినిరవితేజ, హతిరాంనాయక్, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంఇఓ బాలునాయక్ పంచాయతీరాజ్ ఎఇ వరలక్ష్మి, ఎంపిఓ మాతంగి రమేష్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖరెడ్డి, రవినాయక్, రమేష్‌నాయక్, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, నాయకులు చిట్టిబాబు, నాగునాయక్,సిద్దూనాయక్, రవినాయక్, మాన్యానాయక్, లింగానాయక్, ఎర్రానాయక్, ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్,శ్రీహరి, తిరుపతి, భాష్యా, భీమ్లా, సేవానాయక్, అరుణ, ధనావత్ భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి: మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సంత్‌సేవాలాల్ జయంతిని పురస్కరించుకొనిఅయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్‌లు మాట్లాడుతూ అహింసా పద్ధతులు గిరిజన అచార సాంప్రదాయాలు, వారి జీవన విధానాన్ని ఉన్నతస్థితిలో ఉంచి, అనాడు ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా గిరిజనులను అభివృద్ధి చేసేందుకు పోరాటం చేసిన వ్యక్తి సేవాలాల్‌మహారాజ్‌అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వర్‌రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.చంద్రకళ, డిజల్‌రామ్, డి.రవి, రేణుక తదితరులుపాల్గొన్నారు. విద్యుత్ ఉద్యోగుల అధ్వర్యంలో సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు: మిర్యాలగూడ డివిజన్ కార్యాలయ అవరణలో శనివారం విద్యుత్ ఉద్యోగుల అధ్వర్యంలో శ్రీ సంత్‌సేవాలాల్ ఎహారాజ్ 286వ జయంతిఉత్సవాలను ఘనంగా నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగులు ఎ.బాలునాయక్, ఎల్.శ్రీనునాయక్, బి.అమర్‌సింగ్‌నాయక్, ఎఇ రవీందర్‌రెడ్డి, ఎన్.కొండల్‌నాయక్, కె.విజయ్‌కుమార్, మోతీలాల్‌నాయక్, ఎండి షఫీఖాన్, జి.నరేందర్‌రెడ్డి, అంజనేయులు, కె.అశోక్, దీప్లానాయక్, వెంకన్న, కోటయ్యా, శివ, వినోద్, రవినాయక్, సైదానాయక్ తదితరులుపాల్గొన్నారు.




## ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన మహబూబ్‌అలీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ముస్లీం మైనార్టీ నేత, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎండి మహబూబ్‌అలీ శనివారం భువనగిరి పార్లమెంట సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని హైటెక్‌సీటిలో అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ముందుగా పుష్పగుచ్ఛంఅందజేసి శాలువాతో ఘనంగా సన్మాని ంచారు.అనంతరం అయన మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, రియల్‌ఎస్టేట్ రంగం పురోగతి, ముస్లీం మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం నుండి అందించాల్సిన సాయంపై ఇతర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అయన వెంట రాఘవేందర్‌లున్నారు

## దళితులపై జరిగిన దాడి సరైంది కాదు -రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకన్న

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త




దళితులపై జరిగిన దాడి అమానుషమని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వలపట్ల వెంకన్న అరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో రామమందిరంలోకి వెళ్లినదళితులపై అగ్రవర్ణాల వారు దాడి చేయడాన్ని శనివారం అయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో దళితులపైదాడులు చేయడం సరైంది కాదన్నారు. దాడుల నివారణకు ఎన్ని చట్టాలు ఉన్నా అవి కాగితాలకే పరిమిమవుతున్నాయన్నారు.తమిళనాడులో కూడా ఇలాంటి ఘటనలు కూడా జరిగాయని, దళిత కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి బుల్లెట్ డ్రైవింగ్ చేశారని అక్రోషంతో ఒక వర్గానికిచెందిన వారు ఈ దళిత వ్యక్తి రెండు చేతులు నరికి వేశారని, ఇది సభ్య సమాజం సిగ్గుపడే విషయమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. అయన వెంట వేములపల్లి మండల కన్వీనర్ పాల్వాయి సుందర్, కొండేటి అశోక్‌లున్నారు.

## వక్ఫ్‌బోర్డు అధీనంలోకి మస్జిద్ సరాయేమీరాలం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని మస్జీద్ సరాయే మీరాలం కమిటి గడువు ముగిసిన తర్వాత రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అఫీసర్‌అన్ స్పెషల్ డ్యూటీ(ఓఎస్డీ) టాస్క్‌ఫోర్స్ మహమ్మద్ అరీఫ్‌అలీఖాన్ పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ అండ్ అడిటర్ ఎండి మహిమూద్‌నిర్వహణ బాధ్యతలు శనివారం చేపట్టారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అఫీసర్ అదేశాలతో అధికారులు మిర్యాలగూడకు చేరుకొనిఅగస్టు 2024లో కమిటి పదవీ కాలం ముగిసిన అధ్యక్షుడు మహమూద్‌అలీకి ఫోన్ చేసినప్పటికీ రాకపోవడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. మజ్జిద్ గదులలో, దుకాణాలలో ఉన్న వారు అద్దె వక్ఫ్ ఇన్స్‌పెక్టర్‌కు ఇవ్వాలనికోరారు. గత 36 ఏళ్లుగా ఒక్కరే అధ్యక్షుడిగా కొనసాగుతుండడంతో ప్రార్థనాలకు వచ్చే వారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్),



కలెక్టర్,సబ్ కలెక్టర్, బోర్డు చైర్మన్, సిఇఓకు ఫిర్యాదు చేయగా అధికారులు కదిలి వచ్చారు. కమిటికి ఎన్నికల కోసం ప్రకటన జారీ చేస్తామని, పోటీ చేయాలనుకునేవారు ఏకగ్రీవంగా ఒక ప్యానెల్ సమర్పిస్తే వెంటనే అమోదం తెలిపే అవకాశం ఉందని, రెండు, మూడు ప్యానెల్స్ వస్తే ఎన్నిక నిర్వహిస్తామని,ఓఎస్డి పేర్కొన్నారు. మస్జిద్‌కు వచ్చే వారి ఓటర్ జాబితా సిద్దం చేసి ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఎగ్జిక్యూటీవ్ అఫీసర్ సయ్యద్ ఇబ్రహీం, లీగల్ అడ్వైజర్ ఎండి ఇమ్రాన్, సర్వేయర్ ఎండి వాజిలున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.

త్రిపురారం. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వ పరిపాల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులుగా మారి సహచర విద్యార్థులకు విద్యా బోధన చేయడంతో పాటు విద్యాశాఖ, జిల్లా పాలనాధికారి, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యాశాఖ మంత్రిగా కే.కుమారి,జిల్లా కలెక్టర్ గా శ్రావణి, జిల్లా పరిషత్ చైర్మన్ గా ప్రమీల, జిల్లా విద్యాశాఖ అధికారిగా సాయి శ్రీ, తహసీల్దారుగా బి. కీర్తన, ఎంపీడీవో గా కె.ఝాన్సీ, మండల విద్యాధికారిగా అక్షయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పి. అజిత్ కుమార్ లు ఆకర్షణ ఏమైనా వేషధారణలతో తమ ప్రతిభ ను కన బ ర్చి పలువురి ని ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా రవి కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి మెం డే వెంకట్, పద్మ, శ్రీనయ్య లక్ష్మీనర్స య్య , వెంకన్న, శ్రీనివాస్, పులిజాల విష్ణుకుమార్, దానవ త్ సైదా నాయక్, జానకమ్మ తదితరులున్నారు.



## సహకార సంఘాల పదవీకాలం పెంపు పట్ల హర్షం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం సహకార సంఘాల పదవీకాలం పెంపును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ శనివారం హుజూర్ నగర్ పట్టణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో కేక్ కట్ చేసి సంతోషాల సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రాథ మిక సహకార సంఘాల పదవీ కాలం పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు అలాగే భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ శ్రీ నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి,నల్లగొండ

## రుణమాఫీపైపొంతనలేని ముఖ్యమంత్రి ప్రకటనలు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలలో భాగంగా రుణమాఫీ అమలుపై ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని బీఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆరోపించారు.శనివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సమావేశాల లో రైతులందరికీ రుణమాఫీ అయిందని ప్రకటిస్తుండగా సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంకా కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని ప్రకటించడం రుణమాఫీ అమలుపై చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు, రైతుభరోసా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న విధంగా రైతుల ఖాతాలో జమ కావడం లేదని ఆరోపించారు, వెంటనే స్పందించి 100శాతం రుణమాఫీ, రైతుభరోసా పూర్తి చేయాలని కోరారు. ఇచ్చిన హామీలపైన స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించాలని కోరారు, ప్రభుత్వం పూర్తి స్థాయిలో రెండు మూడు రోజుల్లో



రుణమాఫీ రైతు భరోసాను పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. మొదట సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి పెద్ద సైదులు, యల్లబోయిన లింగయ్య, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, ఎస్ టి సెల్ నాయకుడు లావూడ్యా శ్రీనునాయక్, బి ఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, తుమ్మలూరి సైదిరెడ్డి, ఇంజమూరిరాజేష్, సుధర్శన్, హుస్సేన్ పాల్గొన్నారు

## 17 న వృక్షార్చన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నేరేడుచర్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17 న చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలోప్రతి ఒక్కరు మొక్కలు నాటి కెసిఆర్ కు కానుక ఇవ్వాలని డి సి సి బి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి పిలుపునిచ్చారు, శనివారం నేరేడుచర్ల బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో హరితసేన హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో వృక్షార్చన గోడ పత్రికను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూకేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహించే వృక్షార్చనలో భాగంగా మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులు , గ్రామాల్లోని యువత పాల్గొని ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి వాటిసంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు, బిఆర్ఎస్



హయాంలో కేసీఆర్ చేపట్టిన హరితహారం లో కోట్లాది మొక్కలు నాటడంతో నేడు తెలంగాణలో పచ్చదనం పెరిగింది అన్నారు,అడవుల విస్తీర్ణం పెరగడంలో కేసిఆర్ కృషి ఎంతో ఉందని అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు మాజీ మార్కెట్ చైర్మన్ నాగెండ్ల శ్రీధర్ బాబు,పట్టణ మండలప్రధాన కార్యదర్శు లుచిత్తలూరి పెద్ద సైదులు, ఎల్లబోయినలింగయ్య,మాజీ గ్రంథాల చైర్మన్ గుర్రం మార్కండేయ,బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ చిట్యాల శ్రీనివాస్,షేక్ హుస్సేన్,ఇనుపాల పిచ్చిరెడ్డి,శ్రీను నాయక్,శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమణ దారులను హెచ్చరిస్తున్న ఎస్ఐ రవిందర్ నాయక్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన వీధులలో ఫుట్ పాత్ లను ఆక్రమించిన దుకాణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ నాయక్ హెచ్చరించారు, ఆయనశనివారం మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి దుకాణాల యజమానుల వద్దకు వెళ్లి పాద చారులకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించకుండా ఆక్రమించిన ఫుట్ పాతుల నుండి వైదొలగాలని సూచించారు, రోడ్డుకు ఇరువైపుల ఫుట్ పాత్ లను ఆక్రమించుకోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అందరూ స్వచ్ఛందంగా తొలగించుకోకపోతే మున్సిపల్



సిబ్బంది , పోలీస్ సిబ్బందితో తొలగిస్తామని అన్నారు, సిబ్బందితో తొలగిస్తే మీ సామాగ్రి మొత్తం ధ్వంసం అవుతుందని, మీరే స్వచ్ఛందంగా తొలగించుకుంటే మంచిదని హెచ్చరించారు. ఆయన వెంట వార్డు అధికారులు మున్సిపల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మానవ ప్రగతి లో సైన్సు పాత్ర ఎంతో గొప్పది

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు పీవీ దుర్గాప్రసాద్ అన్నారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శనివారం సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలుర పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలి కోన్నత పాఠ శాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవపరి ణామ సిద్ధాంత ఆవ శ్యకత అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడు తూ జీవం ఏ విధంగా ఆవిర్భవించింది, అది ఏ విధంగా పరిణామం చెందిందో వివరించా రు. ఆనాటి నుంచి ఈ నాటి మానవాళి ఎదుగుదలకు సైన్సు ఏ విధంగా ఉపయోగ పడిందో వివరించారు. సైన్స్ ను ఉపయో గించుకొని మానవుడు నిత్య జీవి తంలో ఎన్నో సాహసో పేతమైన కృత్యాలను చేవడుతు న్నాడని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు మూఢనమ్మకాలను



నమ్మవద్దని నిరూపితమైన సైన్స్ వాస్తవ సత్యాలని నమ్మాలని తెలియ జేశారు. విద్యార్థులు నేర్చుకున్న సైన్స్ అంశాలు గ్రామీణ ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఉపయోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు. ప్రధానోపా ధ్యాయులు తాత రాజు శ్రీనివాస్. జయప్రద. డి వెంకటే శ్వర్లు, శైలజ, జనార్ధన్ రెడ్డి ప్రసాద్, కల్వగిరి శ్రీనివాస్ జగదీశ్వర్ రెడ్డి తదితర ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్ కు ఆహ్వానం

### ఆహ్వానించిన నియోజకవర్గ గిరిజన సంఘ నాయకులు

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు రావాల్సిందిగా పలువురు గిరిజన సంఘం నాయకులు శనివారం హైదరాబాదులో పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం నాయకులు మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా.మంజు నాయక్, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బానోత్ తులసి రామ్ నాయక్, తేజావత్ సైదులు నాయక్ మాజీ సర్పంచులు మాలోతు భీమ దు నాయక్, లకావత్ సైదులు, బిక్షం నాయక్, భాస్కర్ నాయక్, ప్రేమ్ నాయక్ బానోతు నాగు నాయక్, బాబు నాయక్ పద్మాబాయి, లక్ష్మీబాయి, వెంకటి నాయక్, వీడి నాయక్, కృష్ణ నాయక్, మూడు. నాగేశ్వరావు నాయక్, బాలా నాయక్ మధు నాయక్, శ్రీనివాస్ నాయక్, గోవింద నాయక్, గబ్బు నాయక్ కిషన్ నాయక్ శోభన్ నాయక్, బాలాజీ నాయక్, శివాజీ రాథోడ్ వస్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు




## వ్యవసాయ రంగంలో సుస్థిరత సాధించాలి

గరిడేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



:వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రైతాంగం అవగాహన పెంచుకొని సుస్థిరమైన వ్యవసాయాన్ని సాధించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ్ నందలాల్ పవార్ అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన్ కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే ద్వారా రైతులకు అందుతున్న సేవలను శిక్షణ కార్యక్రమాలను, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై కె వి కే లో ఉన్న జీవన ఎరువులు ఉత్పత్తి కేంద్రం, భూసార పరీక్ష కేంద్రం, అజోల్ల యూనిట్ తో పాటు పలు వ్యవసాయ రంగ విషయాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగం వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పుల పై, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని వ్యవసాయ రంగంలో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. సూర్యాపేట జిల్లాలో రైతాంగం రసాయనిక ఎరువులపై అధికంగా ఆధారపడుతున్నారని వాటిని విరివిగా వాడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ బి శ్యాంసుందర్ ప్రసాద్, హుజూర్నగర్ ఏడిఏ రవికుమార్, గరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్ శాస్త్రవేత్తలు డి నరేష్, ఏ కిరణ్, టి మాధురి, డి ఆదర్శ్, ఎన్ సుగంధితో పాటు కేవీకే సిబ్బంది ఏ నరేష్, బి ఉపేందర్, ఎం సైదులు, బి రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శుడు

*బీబీనగర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):*

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు ధూమపానం శాపమని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు కులాలకు ఆదర్శపురుషుడయ్యారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు పేర్కొన్నారు. మండలంలోని గుర్రాల దండి గ్రామం లో సేవాలాల్ గుట్ట వద్ద శనివారం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమస్త జీవకోటికి మాతృరూపం తల్లిగా వెలిసిన అమ్మభవాని అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారని అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని అన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూజ నిర్వహించారు. అంతకుముందు బంజారా మహిళల



ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, సేవాలాల్ కమిటీ సభ్యులు చంద్రబాను నాయక్, రాములు నాయక్, గోపి నాయక్, రాజేందర్ నాయక్, సతీష్ నాయక్, వినోద్ నాయక్, సామల ప్రవీణ్ రెడ్డి, పల్ల భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమశివకుమార్, తూర్పునూరి రవి గౌడ్, బుయ్య సంతోష్ గౌడ్, దేశం విజయ్ గౌడ్, జిట్టా యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విలేకరి మృతికి పలువురి సంతాపం

*రామన్నపేట, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)*

రామన్నపేట మండల కేంద్రానికి చెందిన దినపత్రిక సీనియర్ రిపోర్టర్ ఎండి గౌస్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన చాలా సంవత్సరాలు మిర్యాలగూడలో పలు దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేసి అనంతరం గత 15 సంవత్సరాలుగా రామన్నపేట దిన పత్రిక విలేకరి గా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా ఆయన కీలకంగా పని చేశారు. సున్నిత మనస్తత్వం కలిగిన గౌస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈమధ్యనే కోలుకున్నారు. ఇంతలోనే గుండెపోటు వచ్చి ఆయన అకాల మరణం పొందడంతో సహచర విలేకరులతో పాటు వివిధ పార్టీల నాయకులు, ఆయన స్నేహితులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వివిధ పార్టీల నాయకులు, రిపోర్టర్లు, ఆయన స్నేహితులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

# గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):*



మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన తెల్జిరి నరసింహ్మ గొర్రెల మందపై శుక్రవారం రాత్రి వీధి కుక్కల దాడిలో 17 గొర్రెలు మృతి చెందాయని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17 గొర్రెలు మృతి చెందడంతో సుమారు 1.70 లక్షల రూపాయల ఆర్థికంగా నష్టపోయారని, గొర్రెల కాపరి తెల్జిరి నరసింహ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ, పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని, గాయపడిన జీవాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి తనకున్న అధికారముతో చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు పదివేల రూపాయల నష్ట పరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. స్థానిక అధికారులు వీధి కుక్కల నుండి జీవాలు, పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ప్రవేశపెట్టిన గొర్రెల బీమా పథకం అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గొర్రెల బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రెండవ విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని, 50 సంవత్సరాలున్న గొర్లకాపరులు అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్జిరి చిన్న మల్లేశ్, తెల్జిరి నరసింహ్మ, తెల్జిరి మధు, తెల్జిరి శీను, తెల్జిరి ఐలయ్య తదితరులు ఉన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

*భువనగిరి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త*



తెలంగాణ ఎకనామిక్ , స్టాటిస్టిక్స్ సెల్ ఆర్డినేట్స్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లాలో అధ్యక్షుడు ధరణికోట భగత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వడ్డేపల్లి వినోద్ కుమార్, సెక్రటరీగా జయంత్, ఉపాధ్యక్షుడిగా గుణగంటి వెంకటేష్, జాయింట్ సెక్రటరీ కృష్ణ, కోశాధికారిగా సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీను, పబ్లిసిటీ సెక్రటరీగా శ్రావణి, ఇ.సి మెబర్లుగా శారద, భభిత లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జె ఏ సి చైర్మన్ జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి కోశాధికారి శ్రీకాంత్, టిజిఒ కోశాధికారి ఉపేందర్ రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొన్ని ఎన్నికైన వారికి అభినందనలు తెలిపి శాలువులతో సత్కరించారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

## మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికి ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటికిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, ఈఎంఐ కట్టలేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 15 నెలలు



గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని దీనికి తోడు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉప్పల్ డిపో నుంచి భువనగిరికి అదనపు బస్సులు వేసి ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు కొత్త కృష్ణ, భూపాల్ రెడ్డి, సాధనమైన వెంకటేష్, గుర్రాల పాండు, బోడ చంద్రయ్య, బండి రమేష్, బోయిని బిక్షపతి, రచ్చ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త*



:యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి గిరిజన మోర్చా ఆధ్వర్యంలో శనివారం శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని వినాయక చవరస్తలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా నరేష్ నాయక్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బలరాం, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మాజీ బిజెపి రాష్ట్ర నాయకులు సురివి శీను, ఓబిసి మోర్చా నాయకులు బలరాం, బిజెపి నాయకులు సంతోష్, ఏ ఓబిసి మూర్చఅధ్యక్షుడు డిఎల్ఎన్ శ్రీను నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ.

*త్రిపురారం. (ప్రభాతవార్త:*



మండలంలోని కొణత లపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన లక్ష్మ మ్మ కుటుంబాన్ని శనివా రం ఎమ్మెల్సీ మంకెన చిన్న కో టిరెడ్డి పం ామరి ్శంచారు. దశదినకర్మల్లో భాగం గా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తాజా మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి సమీప బంధువైన మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ జితేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జానయ్య తదితరులున్నారు.

# పక్షులు చనిపోతే సమాచారం ఇవ్వండి

డాక్టర్ నాగేంద్ర. త్రిపురారం. (ప్రభాతవార్త: ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి పై సమాచార, సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం జరుగుతున్నందున ప్రజలు అవగాహనతో కూడిన అప్రమత్తతో వ్యవహరించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ చిట్యాల నాగేంద్ర అన్నారు. శనివారం ఆయన ఈమే రకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పశువైద్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు చుట్టుపక్కల ఎక్కడైనా విపరీతంగా పక్షులు చనిపోయిన ఎడల తమ శాఖ నూతనంగా ఏర్పాటుచేసిన 9100 797300 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు

*సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

ప్రస్తుతం జరిగే నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి అయిన పూల రవీందర్ కి బీసీ ఉపాధ్యాయ ఉద్యోగ అంతా మద్దతు పలికి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన నారాయణపూర్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికలను వ్యాపారంగా మయంగా మార్చి బీసీ ఎస్సీ ఎస్టీలను మైనార్టీలను అన్ని ఎన్నికల్లో అగ్రకుల నేతలే గెలుస్తున్నారని ఓట్లు బీసీల వైతే అయిదు శాతం లేని అగ్రకులాల ఎలా గెలుస్తాయని ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యతను చాటిచెప్పుతూ అగ్రకుల ఆధిపత్య రాజకీయాలకు తెలదించాలని బీసీలకు ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో 43 మంది రెడ్డి ఎమ్మెల్యేలు ఉన్నారని, ఈ ఎన్నికల్లో మరొక రెడ్డిని గెలిపించి 44 మందిని చేయడం సరికాదని 60 శాతం ఉన్న బీసీలు కేవలం 19 మంది మాత్రమే ఉండాలని బీసీలను గెలిపించి చట్టసభల్లో బీసీల వానిని వినిపించేలా బీసీ సమాజం ఆలోచించాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు మొత్తం అగ్రకుల అభ్యర్థులను ఈ ఎన్నికల్లో నిలబడ్డారని బిసి తరఫున ఒకే ఒక్క అభ్యర్థి పూల రవీందర్ ఎన్నికల బరిలో నిలిచారని పూల రవీందర్ గెలిపించడం ద్వారా బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.



ఎమ్మెల్సీ ఎన్నికలు వ్యక్తుల మధ్య జరగడంలేదని బడుగుల ఆత్మగౌరవానికి అధిపతి కులాల రాజకీయ అధికారానికి మధ్యన జరుగుతున్న ఎన్నికలని ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపిస్తే వచ్చే 2028 రాష్ట్ర రాజకీయాల చిత్రపటమే మారిపోతుందని బిసి అభ్యర్థి పూల రవీందర్ గెలవడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం సిద్ధిస్తుందని భవిష్యత్తులో బీసీ నీతి ముఖ్యమంత్రి అవుతాడని ఆయన తెలిపారు త్వరలోనే నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటించి బీసీ అభ్యర్థికి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన ప్రకటించారు ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ , బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వెంకటేష్ గౌడ్, నీళ్ల లింగస్వామి, బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండల ఉపాధ్యక్షులు కొల్లూరు నవీన్, జాజుల భాస్కర్, యాదగిరి, ప్రవీణ్, లింగస్వామి

## మడేలయ్య దేవాలయానికి రూ .20 వేల విరాళాన్ని అందజేసిన గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా విద్యాసాగర్

*సంస్థాన్నారాయణపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



నారాయణపురం మండలంలోని మల్లారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న మడేలయ్య దేవాలయ ఉత్సవాలకు గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్ రూ.20 వేల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకుల కిరణ్ కుమార్ , దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాదు నుండి నల్లగొండకు వెళ్తున్న సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లింగోజిగూడెం గ్రామం వద్ద కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అప్పటి బిఆర్ఎస్ పదేండ్ల పాలనపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకత కంటే ఇప్పటి కాంగ్రెస్ పాలన పట్ల ఎక్కువ వ్యతిరేకత వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. కేంద్ర మంత్రి వెంట పార్టీ రాష్ట్ర



ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి రాగా ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ఆలే చిరంజీవి, బత్తుల జంగయ్య గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, ఆలె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్వేషణకై మనస్సును కేంద్రీకరించాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*




చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్, బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్వేషణ కొరకు మనసును పాఠ్యాంశములపై శ్రద్ధ వహించాలన్నారు. విజ్ఞత, వివేకం సమకాలీన విజ్ఞానం పెరగడానికి ఈ క్విజ్ పోటీలు దోహదం చేస్తాయన్నారు. పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళీగౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవిత లక్ష్యం అనే శిల్పానికి శిల్పులు విద్యార్థులే అన్నారు. పుస్తక పటనం లోనే అనుక్షణం ఆనందాన్ని పొందాలన్నారు. అవరోధాలనే అవకాశాలుగా మలుచుకొని లక్ష్యసాధనకై కృషి చేయాలన్నారు. ఈ పోటీలలో 13 బృందాలు పాల్గొనగా విజేతలకు పుస్తక గుచ్ఛాలతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెంలో ఎమ్మెల్సీ కవిత కు ఘన స్వాగతం, సన్మానం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవా ర్త*

బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత శనివారం ఖమ్మం వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ సమీపంలో విలేజ్ ఆహారం హోటల్ వద్ద మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కవిత హోటల్ లో పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలలో విజయం సాధించేలా ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కవిత సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బొల్లా శివశంకర్, మాజీ సర్పంచ్ లు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, సుర్వి యాదయ్య గౌడ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, సమితి మాజీ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం గౌడ్, పన్నాల ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆశాజ్యోతి ధర్మభిక్షం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం నడిపిన స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం అని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ధర్మబిక్షం 103వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ధర్మ బిక్షం చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం నైజాం నవాబును ఎదిరించి తెలంగాణను విముక్తి చేయడంలో ధర్మ బిక్షం పాత్ర మరువలేనిదని, వేలాది ఎకరాల భూమిని భూస్వాముల నుండి పేదలకు పంచారని, భారతదేశం లో గీత వృత్తి రక్షణకై గీసే వానికి చెట్టు అనే నినాదంతో గీత కార్మికులకు అండగా నిలబడ్డారని, నల్లగొండ జిల్లాలో విద్యార్థి సంఘాన్ని స్థాపించి హాస్టల్ ను ఏర్పాటుచేసి అనేకమంది విద్యార్థుల్ని చైతన్యం చేసిన నాయకుడు ధర్మబిక్షం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా ఈ ప్రాంత ప్రజల సాగు, తాగునీరు సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు ఉడత రామలింగం, నీళ్ల బిక్షపతి, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ రవీందర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*చిట్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

:చిట్యాల మాజీ జడ్పీటీసీ సభ్యుడు, మున్సిపాలిటీ ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ శేపూరి రవీందర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం రవీందర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేశం గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మార్కెట్కు వరుసగా మూడు రోజులు సెలవు

*తిరుమలగిరి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.*

సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు మరియు కార్మికులకు తెలియజేయ విషయం ఏమనగా ఈనెల 16 అనగా ఆదివారం రోజున వారాంతపు సెలవు సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు గొల్ల గట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఈనెల 17 అనగా సోమవారం రోజు సెలవు తేది18 అనగా మంగళవారం రోజు సెలవు వరుసగా ఈ మూడు రోజులు మార్కెట్ యార్డుకు సెలవులు కావున ఇట్టి విషయాన్ని రైతు సోదరులు మరియు వ్యాపారస్తులు గమనించి మార్కెట్ యార్డ్ కు ఎలాంటి సరుకులు తీసుకురాకూడదు. ఇట్టి సెలవు రోజుల్లో మార్కెట్ గేటు తీయబడదు. కావున వ్యాపారస్తులు రైతు సోదరులు



గమనించగలరు మార్కెట్ కుల ప్రారంభం తిరిగి తేది19న బుధవారం రోజున ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు సరుకులను అనుమతించి క్రయవిక్రయాలు జరుపబడును సూపర్వైజర్ అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోడీని బీసీ కాదనడం హేమమైన చర్య

*తిరుమలగిరి ఫిబ్రవరి15 ప్రభాతవార్త.*

దేశ ప్రధాని నరేంద్ర మోడీ కులాన్ని ప్రస్తావించి అతని బీసీ కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు శనివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ ప్రధానమంత్రి కులాన్ని గురించి ప్రస్తావించటం అన్యాయమని అన్నారు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఏ కుల వీరిద్దరూ చెప్పగలరని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి హోదాలో ఉన్నా రేవంత్ రెడ్డి డైన అద్దంకి దయ ాకర్ ఈ రకమైన వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయడం అర్థరహితం అని అన్నారు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కులం గాని మతం గాని పుట్టుపూర్వోత్తరాలు తెలియని వ్యక్తులు ప్రధానమంత్రి పై వాక్యాలు చేయడం ఓచనీయమని అన్నారు ఇందిరా గాంధీ కుటుంబానికి సంబంధించిన ఏ వ్యక్తి కూడా బ్రాహ్మణ కులానికి సంబంధించిన వారు కాదని వారు బ్రాహ్మణ కులానికి సంబంధించి ఏ విధంగా నిరూపించగలరని అన్నారు ఈ విషయంపై బ్రాహ్మణ సంఘాల ద్వారా వివేకరణ చేసుకోవచ్చని చెప్పారు రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ ఖాన్ ముస్లిం కి సంబంధించిన వ్యక్తి రాజీవ్ గాంధీ సతీమణి సోనియాగాంధీ ఇటలీకి చెందిన వ్యక్తి క్రిస్టియన్ ఈ రకంగా రాహుల్ గాంధీ బ్రాహ్మణ వ్యక్తి ఎలా అవుతానని ప్రశ్నించారు బ్రాహ్మణవాద కుటుంబము జవహర్లాల్ నెహ్రూ తోనే అంతమైందని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజ్యం రానుందని అన్నారు ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన



హామీలు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటి కూడా నెరవేర్చలేదని ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి వాగ్దానాలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు ఉపాధ్యాయులకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు నాలుగు సంవత్సరాలకు వేయవలసిన పిఆర్సి కమిటీ ఇంతవరకు వేయలేదని ఆరోపించారు ముందు ఇచ్చిన 317 జీవో అమలు పరస్తానని ఇంతవరకు అమలు పరచలేదని అన్నారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో టీచర్లకు ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు 12 లక్షల వరకు ఆదాయం పన్ను రాయితీ ఎంతో మెరుగైందని చెప్పారు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు బిజెపి అభ్యర్థిని సర్వోత్తమ్ రెడ్డిని గెలిపిస్తే సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తారని చెప్పారు అదికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే కేవలం నామమాత్రంగా ఉంటారని అదే ప్రతిపక్ష అభ్యర్థి గెలిపిస్తే ప్రశ్నించే గొంతుతో తయారై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయవచ్చునని చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దీన్ దయాల్ మూల వెంకటరెడ్డి మేకల శ్రీనివాస్ రెడ్డి మూల వెంకటేశ్వర్లు కొండ సోమయ్య ఫోలకం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

*తుంగతుర్తి.ఫిబ్రవరి 15. ప్రభాతవార్త*



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఏఐ కే ఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పంటలు సరిగా పండక పెట్టుబడులు రాక అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రజా సంపదను లూటీ చేయడమే దేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలుచే సేవరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు .ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలబోయిన కిరణ్, ,అరుణోదయ సాంస్క ృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు తడకమల్ల సంజీవ్ , రైతుకూలీ సంఘం మండల నాయకులు జలగం లక్ష్మయ్య, రవీందర్, శ్రీను ,సోములు, యూసఫ్

## మృతునికుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

*తుంగతుర్తి.ఫిబ్రవరి 15. ప్రభాతవార్త*

మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చింతకుంట్ల యాకయ్య కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారికి 10000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాడికొండ సీతయ్య ,గుండ గాని రాములు ,కేతిరెడ్డి గోపాల్ రెడ్డి ,మట్టపల్లి శ్రీశైలం ,పూర్ణ నాయక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై డివైడర్ ఏర్పాటు చేయాలి

*నాగారం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో 365 బి సూర్యాపేట జనగాం ప్రధాన జాతీయ రహదారిపై డివైడర్ ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ గుంతకండ్ల ముకుంద రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. నాగారం బంగ్లా చౌరస్తా లో అర్వపల్లి తిరుమలగిరి మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన విధంగా డివైడర్ ఏర్పాటు చేయాలని కోరారు. డివైడర్ లేకపోవడం వల్ల చౌరస్తాలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులుచొరవ చూపి డివైడర్లు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## తుంగతుర్తి మండలంలో 34 వేల 555 మంది ఓటర్లు

*. తుంగతుర్తి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 60 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శేషు కుమార్ తెలిపారు శనివారం ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 12 ఎంపీటీసీల స్థానాలు ఉన్నాయని అన్నారు మండల వ్యాప్తంగా 34555 మంది ఓటర్లు గా నమోదయ్ ఉన్నారని తెలిపారు ఇందులో పురుష ఓటర్లు 17282 కాగా మహిళలు 17273 గా నమోదయి ఉన్నారని తెలిపారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల జాబితాను మండల కార్యాలయంలో ప్రదర్శించినట్లు తెలిపారు మండలంలో ఎంపీటీసీ స్థానాలు. గొట్టిపర్తి. వెంపటి. బండ రామారం. రామన్నగూడెం. తుంగతుర్తి 1. తుంగతుర్తి 2. గానుగుబండ. రావులపల్లి. కొత్తగూడెం. అన్నారం. వెలుగు పల్లి. సంగం. స్థానాలు ఉన్నట్లు తెలిపారు




## బంజారాల ఆరాధ్య దైవంశ్రీ సంతు సేవాలాల్

*తుంగతుర్తి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మానవాళిని సన్మార్గంలో నడిపించేందుకు సంతు సేవాలాల్ బోధనలు అనుసరణీయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు సమాజ శ్రేయస్సు కోసం సంతు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శనీయమని అన్నారు ఆయన బోధించిన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా పాయసం పప్పు అన్నం తో వండిన పదార్థాన్ని హోమము తో నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంతు సేవాలాల్ జయంతి అధ్యక్షుడు గుగులోతు బాలాజీ. గుగులోతు భాస్కర్. గుగులోతుకాలు. ఉప్పుల రాంబాబు. పెదబోయిన అజయ్. బద్రు. గుగులోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



గిరిజనుల ఆరాధ్యదైవం, సంత్ సేవాలాల్ 286వ జయంతిని హుజూర్‌నగర్ పట్టణంలో శనివారం గుర్రంబోడు భ ూపరి రక్షణ సమితి అధ్యక్షులు, హైకోర్టు నా ్యయవాది, అడ్వకేట్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలాజీనాయక్ మాట్లాడుతూ సేవాలాల్ చూపిన సన్మార్గంలో బంజారా నాయకులంతా నడవాలని, సంచార జాతుల జీవన విధానాన్ని, సంస్కృతిని కాపాడాలన్నారు. సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గుర్రంబోడు గిరిజనుల భూముల కోసం పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు శంభిరెడ్డి, వీసం రాము లు, ఉద్దండ ు, రాజునాయక్, హనుమానాయక్, శ్రీను మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ కోర్డు జడ్జి మారుతి ప్రసాద్ జన్మదిన వేడుకలను కోర్టు ప్రాంగణంలో శనివారం బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయశాఖ సి బ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు ఘనంగా నిర్వహించారు. ముందుగా సివిల్ కోర్టు జడ్జి మారుతి ప్రసాద్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం న్యాయవాద సిబ్బంది, బార్ అసోసియేషన్ నాయకులు, పోలీస్ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో జడ్జిని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక రికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిపి బాణోతు సురేష్‌కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, మద్దుల నాగేశ్వరరావు, కుక డపు సైదులు, బాణోతు శ్రీనివాస్, శంకర్‌నాయ క్, పసుపులేటి వీరు, అడవిరాముడు, మీసాల అంజయ్య, చక్రాల వెంకటేశ్వర్లు, నాగరాజునాయక్, కోర్టు సిబ్బంది పానుగోతు సైదానాయక్, వినయ్, రవీంద్రారెడ్డి, మాధవి, కోర్టు కానిస్టేబుళ్లు వెంకటేశ్వ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రజా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*రాజాపేట, ఫిబ్రవరి*

హైదరాబాద్ నాగోలు సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం రాజపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. సుప్రజా హాస్పిటల్ మేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సిగ విజయ్ కుమార్ గౌడ్ కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యం అతి తక్కువలో మనందరికీ సుప్రజా హాస్పిటల్ లో అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఫ్రీ హెల్త్ క్యాంప్ ని విజయవంతం చేసిన రాజపేట మండల ప్రజలకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ఎస్సై అనిల్ కుమార్, ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం సట్టు జయంత, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్ర రెడ్డి, సుప్రజ హాస్పిటల్ డాక్టర్స్, ఏజీఎంఎస్ కుమార్ నగేష్ నాగరాజు మార్కెటింగ్ బృందం పాల్గొన్నారు. రాజపేట తోటపాటు పరిసర గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ఉచితంగా అందజేసిన మందులు తీసుకున్నారు. డాక్టర్ల సలహాలు స్వీకరించారు. కార్డియాలజీ నిపుణులు ఎముకల మహిళల పిల్లల వైద్య నిపుణులు, జనరల్ మెడిసన్, ఆహార పళ్ళ ఫిజియోథెరఫీ నిపుణులు వైద్య సేవలో అందించారు. పలు రకాల ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన సుప్రజ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 400 మందికి పైగా ఈ వైద్య సేవలు అందుకున్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వీరారెడ్డి

*రాజపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మాజీ ఎంపీపీ, చల్లూరు గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచి, సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి ప్రయాణిస్తున్న కారు శనివారం భువనగిరి బైపాస్ రోడ్డులో ప్రమాదానికి గురైంది. వివాహానికి హాజరై హైదరాబాదు నుండి రాజపేటకు తిరిగి వస్తున్న క్రమంలో భువనగిరి బైపాస్ రోడ్డు వద్ద వెనకనుంచి కారు ఢీకొట్టడంతో వీరారెడ్డి ప్రయాణిస్తున్న కారు నుజ్జునుజ్జయింది. అదృష్టవశాత్తు కారులో ఉన్న వంచ వీరారెడ్డి తో పాటు బేగంపేటకు చెందిన అంజయ్యకు ఎలాంటి హాని జరగలేదు. ఈ సంఘటనతో మండలంలోని అన్ని గ్రామాల వాసులు వీరారెడ్డికి ఫోన్ చేసి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు.

## పరీక్ష సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహ

*రాజాపేట, ఫిబ్రవరి 15*

రాజాపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలలో పరీక్షల వలన కలిగే ఒత్తిడిని జయించడం, ఒత్తిడి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శనివారం కార్యక్రమం నిర్వహించ్చారు.. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మానసిక చికిత్స నిపుణులు డాక్టర్ ప్రీతి స్వరూప్ పాల్గొని కళాశాల విద్యార్థులు పరీక్షల సమయంలో వ్యవహరించాల్సిన పద్ధతులు ఒత్తిడి జయించే మెళుకువల గురించి విద్యార్థులకు సూచనలు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపేట ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి ప్రవీణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ పాల్గొన్నారు

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

*రాజాపేట, ఫిబ్రవరి 15*

నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం రాజపేట మండల భారతీయ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో రాజపేట, పాముకుంటా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఓటర్లను కలిసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య, రాజపేట మండల ఉపాధ్యాయ ఎన్నికల ఇంచార్జ్ షాపురం శ్రీశైలం, రాజాపేట మండల బీసీ మోర్చా అధ్యక్షులు కాకల్ల నవీన్, పాముకుంట బూత్ అధ్యక్షులు రంగ నరేష్, పాల్గొన్నారు

## కల్లుగీత కార్మికుడికి తీవ్రగాయాలు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

:చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కొమ్మగోని శంకరయ్య గౌడ్ శుక్రవారం వృత్తి పనిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శంకరయ్య కల్లు గీసేందుకు శుక్రవారం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారడంతో కిందపడగా తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయాలు తీవ్రంగా కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కలిసిన జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్

*రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్ నూతన అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి, జి. కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్టీని అభివృద్ధి చేయాలని స్థానిక సంస్థ ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని గతంలో కూడా బోనగిరిలో అనేక విజయాలు సాధించామని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అశోక్ పార్టీని ముందుకు తీసుకెళ్తావని ఆశిస్తూ ఈ బాధ్యత అప్పగించడం జరిగిందని మంత్రి అన్నారు. శాయశక్తిలా కృషిచేసి పార్టీని అత్యంత ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లాలని కిషన్ రెడ్డి అశోక్ తో అన్నారు .. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ పెద్దలు జిల్లా అధ్యక్షుని బాధ్యతలు అప్పగించినందుకు కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి, బిజెపి మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ కి ప్రత్యేకంగా రుణపడి ఉంటానని పార్టీ అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర అధ్యక్షుని కలిసిన వారిలో చంద్రశేఖర్ రెడ్డి, మేక రాంరెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు వున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం కిషన్ రెడ్డికి అందజేసి పుష్ప గుచ్ఛం తో సత్కరించారు. కిషన్ రెడ్డి అశోక్ గౌడును శాలువాతో సత్కరించారు.

## ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయండి

*.. రాజాపేట, ప్రభాతవార్త*



గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఆపసోపాలు పడుతుందని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య ఎద్దేవ చేశారు. శనివారం రాజపేట మండలం రఘునాథ పురం లో.. సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్ష పతి, అడవయ్య లు మాట్లాడుతూ, ప్రజలకు ప్రధానంగా ఉపయోగపడే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నెలకు 25 వందలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు రూపాయలు తదితర గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఎర్ర మల్లేష్, కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి, ఉచ్చంతల మల్లేష్, గడ్డం మంకయ్య, బరిగే రాములు తదితరులు పాల్గొన్నారు.


## పరీక్ష సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహ

*రాజాపేట, ఫిబ్రవరి 15*

రాజాపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలలో పరీక్షల వలన కలిగే ఒత్తిడిని జయించడం, ఒత్తిడి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శనివారం కార్యక్రమం నిర్వహించ్చారు.. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మానసిక చికిత్స నిపుణులు డాక్టర్ ప్రీతి స్వరూప్ పాల్గొని కళాశాల విద్యార్థులు పరీక్షల సమయంలో వ్యవహరించాల్సిన పద్ధతులు ఒత్తిడి జయించే మెళుకువల గురించి విద్యార్థులకు సూచనలు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపేట ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి ప్రవీణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ పాల్గొన్నారు


## ధర్మ బిక్షం గౌడ్ సేవలు మరువలేనివి

*తుర్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



ధర్మ బిక్షం గౌడ్ చేసిన సేవలు మరువలేనివని ఆయన స్ఫూర్తి ప్రతి ఒక్క వ్యక్తి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని కేజీ కేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ అన్నారు. . గౌడన్నాళ్ళకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఇస్తున్నటువంటి సేఫ్టీ మోకులకు కంఠమహేశ్వర స్వామి రక్షణ కవచమని నామకరణం చేసి ప్రతి గౌడన్నకి చేయాలని అన్నారూ ఈ కార్యక్రమంలో పాముల కృష్ణ గౌడ్, ఎరుకలి స్వామి గౌడ్, పల్లె నరేష్ గౌడ్ కొండం బాలయ్య గౌడ్ పాల్గొన్నారు

## పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

*తుర్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



బిజెపి బలపరిచిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ మండల కన్వీనర్ కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని కస్తూరిబా పాఠశాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. టీచర్స్ ఓటర్లతో కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బానోతు నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా కామ్రేడ్ ధర్మ బిక్షం జయంతి వేడుకలు

*ఆలేరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



ఆలేరు మండల కేంద్రంలో కామ్రేడ్ ధర్మబిక్షం జయంతి వేడుకలను ఘనంగా ఈ సందర ్భంగా ఆయన చి్ర తప టానికి పూలమాలవేసి నిఎ ాళు లర్పి ంచారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుంపటి వెంకటేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ బిక్షం భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాల్లో పాల్గొని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసి వాటి పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గోరుకొప్పల క్రిష్టయ్య, నల్ల మాస తులసయ్య ,రైతు సంఘం నాయకులు పిక్క గణేష్, బహుజన నాయకులు తుంగ కుమార్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు దుంపటి లింగయ్య, ఆరె బాలరాజు, సూదగాని రాజయ్య, గ్యార భాస్కర్, రాజయ్య, సత్తయ్య, సోమయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారి సేవలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్

*రాజపేట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన రాజపేట కు చెందిన ఊట్కూరు అశోక్ గౌడ్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా నియమితులైన రచ్చ శ్రీనివాస్ తోపాటు యాదగిరిగుట్ట, రాజపేట మండల బిజెపి నాయకులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. స్వయంభులకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో నూతనంగా ఉట్కూరు అశోక్ జిల్లా అధ్యక్షునిగా, రచ్చ శ్రీనివాస్ స్టేట్ కౌన్సిల్ నెంబర్ గా ఎన్నికైన సందర్భంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కళ్లెంశ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు కాఇతి బాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాజపేట నూతన మండల అధ్యక్షులు రమేష్, దొంతు భరత్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమోళి సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్ వంగపల్లి బూతు అధ్యక్షులు సీసా వెంకటేష్ గౌడ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామి హుజూర్నగర్ నియోజకవర్గం

## మేళ్లచెరువు ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు కేటాయింపు

## అభివృద్ధితో మారిన హుజూర్నగర్ నియోజకవర్గం రూపురేఖలు

## మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)





రాష్ట్రంలోనే హుజుర్నగర్ నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా రూపాంతరం చెందుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.తాను శాసనసభ్యుడిగా ఎన్నిక కాక ముందు ఎన్నికయ్యాక నియోజకవర్గ నైసర్గిక స్వరూపం ఏ విదంగా మారి పోయిందో అన్నది ప్రజలు గుర్తించారని ఆయన చెప్పారు.తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక నియోజకవర్గ రూపు రేఖలు మారిపోవడంతో నియోజకవర్గ ప్రజల్లో ఆనందం పరవళ్ల తొక్కుతుందని ఆయన అన్నారు.హుజుర్నగర్ లో జరప తలపెట్టిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని అహ్వానించేందుకు గాను నియోజకవర్గ పరిధిలోని గిరిజన నేతల బృందం శనివారం హైదరాబాద్ లో మంత్రి ని కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.అనంతరం వారితో సమావేశం అయిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద దళిత,గిరిజన,వెనుకబడిన,మైనార్టీ విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సమీకృత పాఠశాలను నెలకొల్పుతున్నామన్నారు.ఇప్పటికే శంకుస్థాపన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అంతే గాకుండా హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో 7.50 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం,4.50 కోట్లతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఆయన వెల్లడించారు.దీనికి తోడు నియోజకవర్గ విద్యార్థి,యువత తో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పనకై హుజుర్నగర్ కేంద్రంలో 50 కోట్ల అంచనా వ్యయంతో వృత్తి నైపుణ్య కళాశాలతో పాటు ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటు చేస్తున్నామన్నారు.అదే సమయంలో నియోజకవర్గ ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులో ఉండే విదంగా సి.టి స్కాన్ మొదలైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.అదే విదంగా హుజుర్నగర్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ లో నిర్మించిన 2,000 హౌజింగ్ బోర్డు ఇళ్లలో ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనారిటీ లకు పెద్ద పీట వేయనున్నట్లు ఆయన తెలిపారు.అత్యంత ప్రాశస్తం కలిగిన మెల్లచెర్వు శివాలయానికి కోటి రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు జానపహాడ్ దర్గాకు ముందెన్నడూ లేని విదంగా మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు హుజుర్నగర్,మఠంపల్లి మండల కేంద్రాలలో క్రిస్టియన్ లకు ప్రత్యేక శ్మశానవాటికలు ఏర్పాటు చేయడంతో పాటు,ముస్లిం మైనారిటీలు మేజర్ గా ఉన్న గ్రామాలలో షాధిఖానాలు నిర్మించామన్నారు.వీటన్నింటినీ మించి నియోజకవర్గం పరిధిలో త్రాగు నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు శాశ్వతంగా సాగు నీటి సమస్య పరిష్కారానికి గాను ఎత్తిపోతల పథకం సామర్థ్యాలను పెంచి ఎక్కువ ఆయాకట్టను సేద్యంలోకి తీసుకొస్తున్నామన్నారు.అదే విదంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్నీ ఎత్తిపోతల పథకాలను పునరుద్దరిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.ముందెన్నడూ లేని రీతిలో నియోజకవర్గ వ్యాప్తంగా డబుల్ రోడ్ నిర్మాణాలు చేపట్టడంతో పాటు నియోజకవర్గ కేంద్రం హుజుర్నగర్ లో బస్ స్టాండ్ ను పునరుద్ధరణకు శ్రీకారం చుట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసిన వారిలో మాజీ జడ్.పి.టి.సి మఠంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య మంజునాయక్,పాలకీడు మాజీ యం పి పి భూక్య గోపాల్ నాయక్, మాజీ జడ్ పి టి సి మోతిలాల్,గిరిజన సంఘాలకు చెందిన నవీన్ నాయక్,భీముడు నాయక్,కృష్ణా నాయక్ తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులు మంత్రిని కలసిన వారిలో ఉన్నారు.

# మెనూ సక్రమంగా అమలు చేయాలిపెండింగ్ పనులు పూర్తి చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



జిల్లాలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టల్స్ నందు నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడి ఓసి సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ పి. రాంబాబు తో కలిసి జిల్లాలోని సంక్షేమ హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపల్స్, హెడ్ మాస్టర్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుల తో కలసి కామన్ మెనూ, పదవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న షెడ్యూల్ మరియు హాస్టల్ మైనర్ రిపేర్ల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, ఉదయం అల్పాహారం మధ్యాహ్నం లంచ్ రాత్రిపూట డిన్నర్ నందు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మెనూ అందించాలని, ఏ రోజుకు కావలసిన కూరగాయలు, పాలను ఆరోజు మార్కెట్లో కొనుగోలు చేయాలని, వాటిని పరిశుభ్రమైన ప్రదేశంలో నిలువ చేసుకోవాలని అన్నారు. బియ్యం, పప్పు, దినుసులు సంబంధిత అధికారులు దగ్గరుండి శుభ్రం చేయించాలని, బియ్యాన్ని వెలుతురు ప్రసరించే ప్రదేశంలో గోడకు కొంచెం దూరంలో నిలువ చేసుకోవాలని, ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్లు నుండి పరిశుభ్రమైన బియ్యాన్ని క్వాలిటీ, క్వాంటిటీ సరిచూసుకొని అధికారులు సంబంధిత పత్రంపై సంతకం చేసి బియ్యాన్ని తీసుకోవాలని , స్టాక్ పాయింట్ల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ని సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే వంట చేయు వంట మనుషులు సమయానికి శుభ్రంగా వండి పెట్టాలని, టిఫిన్స్ సరిగా ఉడికే విధంగా చూసుకోవాలని మధ్యాహ్నం భోజనంలో తప్పనిసరిగా సాంబార్ ఉండే విధంగా చూసుకోవాలని పిల్లలు పరిశుభ్రంగా ఉండి కాళ్ల చేతులు పరిశుభ్రంగా కడుక్కొని డైనింగ్ హాలు లోకి రావాలని కలెక్టర్ సూచించారు. డైనింగ్ హాల్, కిచెన్ రూమ్ లో చెక్ లిస్ట్ డిస్ప్లే చార్ట్స్ పెట్టించాలని. సంక్షేమ హాస్టల్ పని తీరుపై ప్రతి నెల ప్రోగ్రెస్ రిపోర్టు పంపించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. 350 నుండి 400 మంది విద్యార్థులు ఉండే హాస్టల్స్ నందు మిషన్ భగీరథ నీరు వచ్చే విధంగా చూసుకోవాలని, శానిటేషన్ శుభ్రంగా ఉంచుకోవాలని, కిటికీలకు మెస్ లు అమర్చుకోవాలని అన్నారు.సంక్షేమ హాస్టల్స్ నందు రిపేర్లు అన్ని పూర్తిచేయాలని ఇంకా ఏమైనా రిపేర్లు పెండింగ్ ఉంటే నెలలోపు పూర్తి చేయాలని అన్నారు. గోడలకు వైట్ వాష్ వేయించాలని ట్యాంకులు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఫ్యాన్లు, లైట్లు ప్రతి గదిలో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. రాబోవు 10వ తరగతి వార్షిక ఫలితాలలో జిల్లాను నూటికి నూరుకు శాతం 75 శాతం మార్కులతో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక క్లాసులు నిర్వహించి నూరు శాతం ఫలితాలను విధంగా జిల్లాను అగ్రస్థానంలో నిలవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి బిఎస్ లత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనసూర్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రసాద్, డి. ఇ రమేష్ జిల్లాలోని సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపాల్ లు, స్పెషల్ ఆఫీసర్లు, హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానవ ప్రగతి లో సైన్సు పాత్ర ఎంతో గొప్పది

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు పీవీ దుర్గాప్రసాద్ అన్నారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శనివారం సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలుర పాఠ శాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలి కోన్నత పాఠ శాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్వి న్ జీవపరి ణామ సిద్ధాంత ఆవ శ్యకత అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడు తూ జీవం ఏ విధంగా ఆవిర్భవించింది, అది ఏ విధంగా పరిణామం చెందిందో వివరించా రు. ఆనాటి నుంచి ఈ నాటి మానవాళి ఎదుగుదలకు సైన్సు ఏ విధంగా ఉపయోగ పడిందో వివరించారు. సైన్స్ ను ఉపయో గించుకొని మానవుడు నిత్య జీవి తంలో ఎన్నో సాహసో పేతమైన కృత్యాలను చేపడుతు న్నాడని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మవద్దని నిరూపితమైన సైన్స్ వాస్తవ సత్యాలని నమ్మాలని తెలియ జేశారు. విద్యార్థులు నేర్చుకున్న సైన్స్ అంశాలు గ్రామీణ ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఉపయోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు. ప్రధానోపా ధ్యాయులు తాత రాజు శ్రీనివాస్. జయప్రద. డి వెంకటే శ్వర్లు. శైలజ, జనార్దన్ రెడ్డి ప్రసాద్, కల్వగిరి శ్రీనివాస్ జగదీశ్వర్ రెడ్డి తదితర ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

